నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 20-5-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 231 | పేజీలు:4 | వెల: రూ.1/-

రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, మే 19: రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చేనేత, జౌళిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను నియమించింది. రవాణాశాఖ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్‌కు, రిజిస్ట్రేషన్, స్టాంపుల కమిషనర్‌గా రాహుల్ బొజ్జాకు అదనపు బాధ్యతలు అప్పగించింది. విద్యాశాఖ కార్యదర్శిగా వాకాటి కరుణను బదిలీ చేయగా.. ఔషధ నియంత్రణ సంచాలకులుగా రిజ్వీకి అదనపు బాధ్యతలు, జీడీఏ కార్యదర్శిగా వీ శేషాద్రికి అదనపు బాధ్యతలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియాకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది.

రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన గాయత్రి రవి

హైదరాబాద్, మే 19: టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి).. రాజ్యసభ స్థానానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను గాయత్రి రవి సమర్పించారు. నామినేషన్ దాఖలు కంటే ముందు గన్‌పార్కులోని అమరవీరుల స్థూపానికి రవి నివాళు లర్పించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికకు రవి నామినేషన్ దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు గువ్వల బాలరాజు, బాల్క సుమన్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, ఆరూరి రమేశ్, ఎమ్మెల్సీ తాత మధు, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

గ్రూప్-4 పోస్టుల నియామక ప్రక్రియపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్, మే 19: రాష్ట్రంలో గ్రూప్ ? 4 పోస్టుల నియామక ప్రక్రియపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రూప్ ? 4 పరిధిలో ఖాళీగా ఉన్న 9,618 పోస్టుల భర్తీ ప్రక్రియపై చర్చించారు. ఈ నెల 29వ తేదీ లోపు టీఎస్‌పీఎస్సీకి వివరాలు పంపాలని అన్ని శాఖల ఉన్నతాధికారులకు సీఎస్ సోమేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

ఇప్పటికే గ్రూప్ -1తో పాటు పోలీసు కానిస్టేబుల్స్, ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు చదువుల్లో నిమగ్నమైపోయారు. ఇక గ్రూప్-4 నోటిఫికేషన్ కూడా త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

15 రోజుల్లో పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలి: మంత్రి సబితారెడ్డి

రంగారెడ్డి, మే 19: రాష్ట్రంలోని 9,300 పాఠశాలల్లో ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక వసతులను 15 రోజుల్లో సమకూర్చాలని మంత్రి సబితారెడ్డి ఆదేశించారు. రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఆమె మనఊరు – మనబడి కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 60 శాతం విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో కనీస సౌకర్యాలు పూర్తి చేస్తున్నామని తెలిపారు. 1 నుంచి 8 తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియ పుస్తకాల ముద్రణ జరుగుతుందని, కాస్తా ఆలస్యమైనా.. జూన్ రెండో వారానికి పుస్తకాలు అందిస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్, పేరెంట్స్ మీటింగ్ ఉంటుందన్నారు. 23 నుంచి పదో తరగతి పరీక్షలు ఉంటాయని, అందుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. గ్రామాల పరిధిలో పంచాయతీలు పాఠశాలలు క్లీన్ చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా ఒక వ్యక్తిని కేటాయిస్తారని చెప్పారు. జూన్ ఒకటి నుంచి బడి బాట ఎటుందన్నారు.

కళాకారులకు ఉపాధి కల్పన.. దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మే 19: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన రీజినల్ ఔట్ రీచ్ బ్యూరో(ఆర్‌వోబీ) ఉపాధి కల్పన నిమిత్తం రాష్ట్రంలోని సాంస్కృతిక బృందాలు, కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. నాటిక, నృత్య నాటిక, వీధి నాటకాలు, ఫ్లాస్‌మాబ్, జానపద, సాంప్రదాయ, పౌరాణిక కళలు, మ్యాజిక్, తోలుబొమ్మల ఆటలు, ఒగ్గుకథ, యక్షగానం తదితర కళారూపాలు ప్రదర్శించగల కళాకారులు, గాయకులు, సంగీత కళాకారులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నది.ఆసక్తి ఉన్న వారు తమ దరఖాస్తులను జూన్ 14, 2022లోపు హైదరాబాద్‌లోని రీజినల్ ఔట్‌రీచ్ బ్యూరో కార్యాలయానికి పంపాలని సూచించింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం www. davp.nic.in, తాజా ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో అందుబాటులో ఉందని పేర్కొంది.

దేశవ్యాప్తంగా రీజినల్ ఔట్ రీచ్ బ్యూరో విభాగాలు కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్యం, సంక్షేమంపై కళాకారులతో ప్రదర్శనల ద్వారా వచ్చిన ప్రజలకు అవగాహన కల్పిస్తాయి.

చరిత్రలో నేటినిజం



కళ ఎదలో ముద్రించు నటుల
మదిలను గాలించు చిత్రములను చేయుటలో
నడవెరిగిన భావుకుడిగ
విడుదుగ 'బాలు మహేంద్ర' చిత్రసీమ గెలిచెన్!!



(మే 20 సినిమా నిర్మాత, దర్శకుడు బాలుమహేంద్ర పుట్టిన రోజు..)

-రాధశ్రీ
సెల్: 9494481210

పెండింగ్ పనులను గడువు లోగా పూర్తి చేయాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, మే 19: తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మాసాబ్ ట్యాంక్‌లోని మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయంలో మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌తో కలిసి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

అందులో భాగంగా నగరంలోని పలు ప్రభుత్వ శాఖలకు చెందిన స్థలాలలో ఎన్నో సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న నిరుపేదలకు ఆ స్థలాలను కేటాయించాలని నిర్ణయించామన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని జీర, సోమప్ప మఠం స్థలాల్లో ఎన్నో సంవత్సరాల నుంచి నివసిస్తున్న నిరుపేదలు ఆ స్థలంలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారని, దేవాదాయ శాఖ కు చెందిన ఈ స్థలాన్ని ఉఊఓఅ కి బదిలీ చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా శ్యామలకుంటలో సుమారు 330 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయని, ఊ 58 కింద 2014లో రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. కోర్టు కేసులు ఉన్నందున రెగ్యులరైజేషన్ చేయలేదని వివరించారు. వీరు కూడా తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. అవసరమైన చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.

రాంగోపాల్ పేట డివిజన్ జీరా కాలనీ లో 134 గృహాలు ఉన్నాయని, 1994 సంవత్సరంలో ఉ.ా 816 కింద వీరందరు రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు.

దరఖాస్తు చేసిన సమయంలో ఈ స్థలం విషయంలో సుప్రీం కోర్టులో పలు వివాదాలు పెండింగ్ లో ఉండటంతో ఇండ్ల రెగ్యులరైజేషన్ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచారని మంత్రి శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.

సుప్రీం కోర్టులో ఉన్న కేసు 2002 లో లబ్దిదారులకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఉ.ా 816 గడువు ముగిసినందున ఈ దరఖాస్తులు ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్నాయని, ఉ.ా 816 గడువు ను పొడిగించడం ద్వారా వారికి న్యాయం చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు మంత్రి సూచించారు.

ప్రభుత్వం పురాతన కట్టడాలను పరిరక్షించేందుకు ప్రభుత్వ అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. బన్సీలాల్ పేట లోని మెట్లబావి ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ఇక్కడకు వచ్చే పర్యాటకుల కోసం వాకింగ్ ట్రాక్, ఫౌంటెన్, వ్యూ పాయింట్ స్కై వాక్, కెఫేటేరియా, బెంచీలు వంటివి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పనులను నిర్దేశిత ఆగస్టు 15 వ తేదీ నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఎంజీ రోడ్ లోని గాంధీ పార్క్ సుందరీకరణ, నూతన గాంధీజీ విగ్రహం ఏర్పాటు కు సంబంధించిన పనుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహానికి అదనంగా 16 ఫీట్ల నూతన గాంధీజీ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువు నాటికి నూతన విగ్రహం ఏర్పాటు, పార్క్ అభివృద్ధి, సుందరీ కరణ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

భారతదేశం ప్రస్తుతం ప్రపంచానికి ఒక కొత్త ఆశగా ఉన్నది-ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే 19:వడోదరా లోని కరేలీబాగ్ లో జరుగుతున్న 'యువ శిబిరా'న్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రసంగించారు. కుండల్ ధామ్ లోని శ్రీ స్వామినారాయణ్ మందిరం మరియు వడోదరా లోని కరేలీబాగ్ లో గల శ్రీ స్వామినారాయణ్ మందిరం శిబిరాన్ని నిర్వహిస్తున్నాయి.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, మన గ్రంథాలు ప్రతి తరం లో వ్యక్తి యొక్క ప్రవర్తన ను నిరంతరం గా దిద్ది తీర్చుకోవడం అనేదే ప్రతి ఒక్క సమాజాని కి పునాది గా ఉంటుంది అని మనకు బోధిస్తున్నాయి అన్నారు. ఈ రోజు న జరుగుతూ ఉన్నటువంటి శిబిరం మన యువతీ యువకుల లో మంచి 'సంస్కారాల' ను పాదుకొల్పుతుండటం తో పాటు గా సంఘం, గుర్తింపు, గౌరవం, ఇంకా దేశ పునర్జాగరణ కై ఉద్దేశించిన పవిత్రమైనటువంటి మరియు స్వాభావికమైనటువంటి కార్యక్రమం కూడా అని ఆయన స్పష్టం చేశారు.

ఒక 'న్యూ ఇండియా' ను నిర్మించడం కోసమంటూ ఒక సామూహిక సంకల్పాన్ని తీసుకోవాలని, కలసికట్టుగా ప్రయత్నాలు చేయాలని ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆ 'న్యూ ఇండియా' యొక్క గుర్తింపు కొత్తది గా ఉండాలి, అది దూరదర్శి గా ఉంటూనే దాని సంప్రదాయాలు పాతదనానికి తావు ను ఇచ్చేవి గా కూడాను ఉండాలి. అటువంటి న్యూ ఇండియా ఆలోచనల లో కొత్తది గాను, శతాబ్దాల పాతదైన సంస్కృతి ని కలబోసుకొన్నదిగాను ఉడి ముందుకు సాగిపోవాలి, యావత్తు మానవాళి కి ఒక దారి ని చూపేది గా ఉండాలి అని ఆయన అన్నారు. "ఎక్కడ సవాళ్ళు ఉన్నా, అక్కడ భారతదేశం ఆశాభావం తో ప్రత్యక్షమవుతుంది, ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ భారతదేశం ఆ సమస్యల కు పరిష్కారాల ను ప్రదానం చేస్తుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

కరోనా సంక్షోభం కాలం లో ప్రపంచాని కి టీకా మందుల ను మరియు ఔషధాల ను చేరవేయడం మొదలుకొని చెల్లాచెదరైనటువంటి సరఫరా వ్యవస్థ నడుమ ఆత్మనిర్భరత యొక్క ఆశ ను చిగురింపజేయడం వరకు, ప్రపంచం లో అశాంతి మరియు సంఘర్షణ లు చెలరేగుతూ ఉన్న వేళ లో శాంతి కోసం ఒక సమర్థమైనటువంటి దేశం యొక్క పాత్ర ను పోషించడం వరకు చూస్తే భారతదేశం ఇవాళ ప్రపంచానికి ఒక సరికొత్త ఆశ గా నిలచింది అని ప్రధాన మంత్రి అన్నారు.

మనం మానవ జాతి అంతటికీ యోగ తాలూకు మార్గాన్ని చూపుతూ ఉన్నాం; ఆయుర్వేద యొక్క శక్తి ని వారికి పరిచయం చేస్తున్నాం అని ప్రధాన మంత్రి అన్నారు. ఇవాళ, ప్రజల భాగస్వామ్యం పెరగడంతో పాటే ప్రభుత్వం యొక్క పని చేసే సరళి మరియు సమాజం యొక్క ఆలోచించే పద్ధతి మారిపోయింది అని ప్రధాన మంత్రి చెప్పారు.

ప్రస్తుతం, భారతదేశం లో ప్రపంచం లోకెల్లా మూడో అతి పెద్ద స్టార్ట్-అప్ వ్యవస్థ నెలకొన్నది, మరి దీనికి నాయకత్వాన్ని వహిస్తున్నది భారతదేశం లోని యువతే. "మనం సాఫ్ట్ వేర్ మొదలుకొని అంతరిక్షం వరకు, ఒక కొత్త భవిష్యత్తు కోసం తపిస్తున్నటువంటి దేశం గా ఎదుగుతూ ఉన్నాం. మనకు సంస్కారం అంటే అర్థం విద్య, సేవ, ఇంకా సంవేదనశీలత లే. మనకు సంస్కారం అంటే అర్థం సమర్పణ భావం, దృఢ నిశ్చయం మరియు సామర్థ్యం అని అర్థం. మనం మనల ను ఉన్నతులు గా మార్చుకొందాం రండి, అయితే మన అభ్యున్నతి అన్యుల సంక్షేమాని కి సైతం ఒక మాధ్యమం గా రూపుదాల్చాలి. మనం సాఫల్యం తాలూకు శిఖరాల ను అందుకొందాం.

అదే కాలం లో, మన సాఫల్యం అందరికీ సేవ చేసేటటువంటి ఒక సాధనం గా కూడా ఉండాలి. భగవాన్ స్వామినారాయణ్ బోధన ల సారాంశం ఇదే, మరి భారతదేశం యొక్క స్వభావం కూడా ఇదే" అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి వడోదరా తో తన కు గల దీర్ఘ కాలిక అనుబంధాన్ని గుర్తు కు తీసుకు వచ్చారు. తన నిజ జీవనం లో మరియు రాజకీయ జీవనం లో వడోదరా కు ఉన్నటువంటి ప్రాముఖ్యాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' మూలం గా వడోదరా ప్రపంచ ఆకర్షణ తాలూకు మహత్త్వపూర్ణమైన కేంద్రం గా మారిపోయింది.

అదే విధం గా పావాగఢ్ ఆలయం కూడా ప్రపంచంలో అందరి ని ఆకట్టుకొంటున్నది అని ఆయన అన్నారు. 'సంస్కార నగరి' వడోదరా ను గురించి ప్రపంచవ్యాప్తం గా తెలుసుకోవడం జరుగుతున్నది. ఎందుకంటే వడోదరా లో తయారైన మెట్రో రైలు పెట్టెల ను ప్రపంచం అంతటా ఉపయోగిస్తున్నారు. ఇదీ వడోదరా యొక్క శక్తి అని ప్రధాన మంత్రి అన్నారు. మనకు దేశ స్వాతంత్ర్య పోరాటం లో ప్రాణాల ను అర్పించే అవకాశం అయితే లభించలేదు, కానీ మనం దేశం కోసం జీవించగలం అని ప్రధాన మంత్రి అన్నారు. "2023వ సంవత్సరం లో ఆగస్టు 15 నాటికి, మనం నగదు తో ముడిపెట్టిన లావాదేవీల ను జరవడాన్ని ఆపివేయలేమా? అని ఆయన ప్రశ్నించారు. మనం డిజిటల్ పేమెంట్స్ మార్గాన్ని అనుసరించగలమా? వీరు అందించేటటువంటి చిన్న తోడ్పాటు అనేది చిన్న వ్యాపారుల మరియు అమ్మకందారుల జీవనం లో ఒక పెద్ద వ్యత్యాసాన్ని తీసుకు రాగలదు" అని ఆయన అన్నారు. అదే విధం గా, స్వచ్ఛత కోసం, సింగిల్- యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించడాన్ని మరియు పోషకాహార లేమి ని అడ్డగించడం కోసం కూడాను సంకల్పాన్ని తీసుకోవచ్చును అని ఆయన అన్నారు.

కాశీ లో స్నానఘట్టాల ను శుభ్రం చేయడం కోసం నాగాలాండ్ కు చెందిన ఒక బాలిక చేపట్టిన ఉద్యమాన్ని గురించి కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఆ బాలిక ఒక్కతే ఈ ఉద్యమాన్ని ఆరంభించింది మరి తరువాత తరువాత ఎంతో మంది ఆ ఉద్యమం లో జత కలిశారు. ఇది సంకల్పాని కి ఎంతటి శక్తి ఉన్నదీ తెలియజెప్తున్నది. దేశానికి సహాయపడడం కోసం విద్యుత్తు ను ఆదా చేయడం గాని, లేదా ప్రాకృతిక వ్యవసాయాన్ని అవలంబించడం వంటి చిన్న చిన్న ఉపాయాల ను ఆచరణ లోకి తీసుకువడం గాని చేయండి అని ప్రధాన మంత్రి కోరారు.

పెండింగ్ పనులను గడువులోగా పూర్తి చేయాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, మే 19:తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మాసాబ్ ట్యాంక్‌లోని మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయంలో మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌తో కలిసి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

అందులో భాగంగా నగరంలోని పలు ప్రభుత్వ శాఖలకు చెందిన స్థలాలలో ఎన్నో సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న నిరుపేదలకు ఆ స్థలాలను కేటాయించాలని నిర్ణయించామన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని జీర, సోమప్ప మఠం స్థలాల్లో ఎన్నో సంవత్సరాల నుంచి నివసిస్తున్న నిరుపేదలు ఆ స్థలంలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారని, దేవాదాయ శాఖ కు చెందిన ఈ స్థలాన్ని ఉఊఓఅ కి బదిలీ చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా శ్యామలకుంటలో సుమారు 330 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయని, ఊ 58 కింద 2014లో రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. కోర్టు కేసులు ఉన్నందున రెగ్యులరైజేషన్ చేయలేదని వివరించారు. వీరు కూడా తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. అవసరమైన చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.

రాంగోపాల్ పేట డివిజన్ జీరా కాలనీ లో 134 గృహాలు ఉన్నాయని, 1994 సంవత్సరంలో ఉ.ా 816 కింద వీరందరు రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు.

దరఖాస్తు చేసిన సమయంలో ఈ స్థలం విషయంలో సుప్రీం కోర్టులో పలు వివాదాలు పెండింగ్ లో ఉండటంతో ఇండ్ల రెగ్యులరైజేషన్ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచారని మంత్రి శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. సుప్రీం కోర్టులో ఉన్న కేసు 2002 లో లబ్దిదారులకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఉ.ా 816 గడువు ముగిసినందున ఈ దరఖాస్తులు ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్నాయని, ఉ.ా 816 గడువు ను పొడిగించడం ద్వారా వారికి న్యాయం చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు మంత్రి సూచించారు.

ప్రభుత్వం పురాతన కట్టడాలను పరిరక్షించేందుకు ప్రభుత్వ అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. బన్సీలాల్ పేట లోని మెట్లబావి ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ఇక్కడకు వచ్చే పర్యాటకుల కోసం వాకింగ్ ట్రాక్, ఫౌంటెన్, వ్యూ పాయింట్ స్కై వాక్, కెఫేటేరియా, బెంచీలు వంటివి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పనులను నిర్దేశిత ఆగస్టు 15 వ తేదీ నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఎంజీ రోడ్ లోని గాంధీ పార్క్ సుందరీకరణ, నూతన గాంధీజీ విగ్రహం ఏర్పాటు కు సంబంధించిన పనుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహానికి అదనంగా 16 ఫీట్ల నూతన గాంధీజీ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువు నాటికి నూతన విగ్రహం ఏర్పాటు, పార్క్ అభివృద్ధి, సుందరీ కరణ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

లండన్‌లో ఆటో మొబైల్ ఇండస్ట్రీ లీడర్స్‌తో మంత్రి కేటీఆర్ భేటీ

హైదరాబాద్, మే 19: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ లండన్ పర్యటనలో బిజీ బిజీగా గడుపుతున్నారు. యునైటెడ్ కింగ్‌డం-ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూకేఐబీసీ), ఎస్ఎంఎంటీ ఏర్పాటు చేసిన మూడో రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆటో మొబైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో కేటీఆర్ సమావేశమై.. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఎలక్ట్రిక్ వెహికల్ రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని కేటీఆర్ తెలిపారు. విదేశీ పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందన్నారు. రాష్ట్రంలో సమగ్రమైన, ప్రగతిశీల ఈవీ పాలసీని ప్రారంభించామని చెప్పారు. ఇప్పటికే పలు ఈవీ కంపెనీలు తమ కార్యకలాపాలను తెలంగాణలో ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయని కేటీఆర్ గుర్తు చేశారు.

మున్నూరు కాపులకు సీఎం కేసీఆర్ సముచిత స్థానం ఇచ్చారు: మంత్రి గంగుల

హైదరాబాద్, మే 19:తెలంగాణ రాకముందు మున్నూరు కాపులను రాజకీయంగా వాడుకున్నారని, బీసీల్లో అధిక శాతం ఉన్న మున్నూరు కాపులకు అఃట కేసీఆర్ పదవులు ఇచ్చి గౌరవించడం అభినందనీయమని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్రకు అవకాశం ఇచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. కుల సంఘం సమావేశం పెట్టడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారని, అయితే తన కులాన్ని ముందు తాను గౌరవిస్తానని చెప్పారు. అన్నీ పార్టీలు గుర్తించాలంటే కుల సంఘాలు పటిష్టంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో బీసిలకు నాలుగు మంత్రిత్వ శాఖలు కేటాయించారని, హైదరాబాద్ మహానగరంలో మున్నూరు కాపులకు రెండు సార్లు మేయర్ పదవీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే కోకాపేటలో కోట్ల విలువైన స్థలం మూన్నూరు కాపు భవనానికి ఇచ్చారని, మున్నూరు కాపులు ఎల్లప్పుడూ కేసీఆర్ వెన్నంటే ఉంటారని పేర్కొన్నారు.

ఈతకు వెళ్లి మృత్యు ఒడికి.. ఇద్దరు విద్యార్థులు మృతితో విషాదం

కరీంనగర్ , మే 19:ఈతకు వెళ్లిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు నీటమునిగి చనిపోయిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. గంభీరావుపేటకు చెందిన రవితేజ, సమీర్ ఇంటర్ పరీక్షలు ముగియడంతో గ్రామంలోని చెరువులో ఈతకు వెళ్లి గల్లంతయ్యారు. చెరువు సమీపంలోని ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో గజ ఈతగాళ్లను పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు.

గాలింపులో మొదట రవి తేజ మృతదేహం లభ్యం కాగా సమీర్ కోసం విస్తృతంగా గాలించి చివరకు మృతదేహాన్ని వెలికితీశారు. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

దళిత బంధు దేశానికే దిక్సూచి : వినోద్‌కుమార్

జమ్మికుంట, మే 19: దళిత బంధు దేశానికే దిక్సూచిగా నిలిచిందని, ప్రపంచంలోనే ఎక్కడా లేని పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. దళితులను ధనికులుగా మార్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఆయనకు ప్రతి కుటుంబం వెన్నంటి ఉండాలని పిలుపునిచ్చారు.

గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీఆర్ఎస్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి ఇంటికి వచ్చారు. అక్కడే దళిత బంధు కింద మంజూరైన యూనిట్ టాటా ఏస్ వాహనాన్ని లబ్ధిదారుడు అరుణ్‌కుమార్‌కు అందజేసి అతడిని సన్మానించారు. అనంతరం వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. దళితబంధు లబ్ధిదారులు పలు రకాలైన వ్యాపారాలు, వాహనాలు పొందారని, ఆయా రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.

పథకాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొద్ది రోజుల్లోనే ప్రతి నియోజకవర్గంలోనూ దళిత బంధు అమలు చేసేందుకు సీఎం ప్రణాళిక తయారు చేస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు జీవీ, జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, జడ్పీటీసీ డాక్టర్ శ్యాం, కౌన్సిలర్ దిడ్డి రాము, హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు వొల్లాల శ్రీనివాస్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు లింగారావు, నాయకులు, తదితరులున్నారు.

కొలతలు లేకుండా మానవ మనుగడ సాధ్యమా..?

(20 మే 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం' సందర్భంగా)

బరువు చూడాలన్నా, ఎత్తు కొలవాలన్నా, బిల్లు కట్టాలన్నా, డబ్బు లెక్కించాలన్నా, కరోనా పరీక్ష చేయించాలన్నా, కూరగాయలు కొనాలన్నా, నూనె తీసుకోవాలన్నా, బిపి/పల్స్/ఉష్ణోగ్రత /మధుమేహ వివరాలు కావాలన్నా, ఫలసాయం అమ్మాలన్నా, కిరాణ సరుకులు/ చెప్పులు/బట్టలు కొనాలన్నా, పెట్రోల్ నింపుకోవాలన్నా, గ్యాస్ కొనాలన్నా, ఒకటేమిటి ఏ కార్యం చేసినా, ఏది కొన్నా, ఏది అమ్మినా కొలతలు లేకుండా ఏ పని చేయడం సాధ్యపడదు. ఇలాంటి కొలతల ప్రాధాన్యతను గుర్తించిన 17 దేశాల అంతర్జాతీయ సమాజం 20 మే 1875న 'మీటర్ సదస్సు'ను నిర్వహించడం జరిగింది. ఘన, ద్రవ, వాయు పరిమాణాలను నిర్ణయించడానికి కొలతలు వినియోగించబడుతాయి. వైజ్ఞానిక సాంఘీక శాస్త్ర విభాగాలన్నీ కొలతల మీదనే ఆధారపడి ఉంటాయి. పారిశ్రామిక, పరిశోధనలు, ఆర్థిక లావాదేవీలు, కాలుష్య అంచనాలు, ఔషధ డోసులు, ఆవిష్కరణలు, అంతర్జాతీయ వాణిజ్య, వ్యాపారాల్లో ప్రపంచ దేశాలన్నీ ఏకరూప యూనిట్లపై ఏకాభిప్రాయానికి రావాలని ఈ సదస్సులో తీసుకున్న తీర్మాణం నేటికీ సముచితంగా, అనుసరణీయంగా ఉన్నది. ఈ సదస్సు తీర్మానానికి గుర్తుగా ప్రతి ఏటా 20 మే రోజున 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం (వరల్డ్ మెట్రాలజీ డే)' నిర్వహించుట జరుగుతోంది.

కోవిడ్-19 విపత్తు నేపథ్యంలో ఈ ఏడాది ప్రపంచ కొలతల దినం - 2022 నినాదంగా 'డిజిటల్ యుగంలో కొలతల శాస్త్రం (మెట్రాలజీ ఇన్ డిజిటల్ ఎరా)' అనే అంశాన్ని తీసుకోవడము జరిగింది. ఆరోగ్య పరిరక్షణ ప్రక్రియల్లో కొలతల ప్రాధాన్యత అనంతం. కొలతలశాస్త్ర వినియోగంతోనే ఆరోగ్యం సిద్ధిస్తూ, సుఖజీవనానికి దారి తీస్తుంది. జీవన ప్రమాణాలు పెరగడానికి, పర్యావరణ పరిరక్షణకు కొలతలు పునాదులుగా మారాయని మరువరాదు. 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం' వేదికగా మన ఆరోగ్య పరిరక్షణ, జీవన ప్రమాణాల పెరుగుదలలో కొలతల ప్రాధాన్యతలను సాధారణ జనానికి వివరించడం జరుగుతుంది. కరోనా మహమ్మారి సంక్షోభ సమయంలో కూడా వైరస్ వ్యాప్తి, నిర్ధారణ పరీక్షలు, కేసులు, రికవరీలు, పాజిటివిటీ రేటు, మరణాల రేటు లాంటి విలువైన సమాచారం కొలతలశాస్త్రంతో మాత్రమే జరిగిందని తెలుసుకోవాలి. నేటి అత్యాధునిక డిజిటల్ యుగంలో కొలతలశాస్త్రం ప్రధాన భూమికను నిర్వహిస్తోందని నమ్మాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా యస్ఐ యూనిట్లు ఏకరూప ప్రమాణాలుగా పొడవును మీటర్లు, కాలాన్ని సెకన్లు, ద్రవ్యరాశిని కిలోగ్రామ్‌లు, ఉష్ణోగ్రతను డిగ్రీ కెల్విన్‌లు, పదార్థ పరిమాణాన్ని మోల్‌లు, ఎలక్ట్రిక్ కరెంట్‌ను ఆంపియర్లు, ల్యుమినస్ ఇంటెన్సిటీని కాండెలా యూనిట్లలో సూచించడం జరుగుతున్నది.

భారతదేశంలో చేసిన 'లీగల్ మెట్రాలజీ ఆక్ట్, 2009' చట్టం ప్రకారం అమ్మకాలు, కొనుగోల్ల సందర్భాలలో తూనికలు, కొలతల ప్రాధాన్యత చాలా ఉంటుంది. కొలతల్లో మోసాలు, నకిలీ వస్తువులు, ఆహార కల్తీలు లాంటి వినియోగదారులకు జరిగే అన్యాయాలను నియంత్రించడానికి లీగల్ మెట్రాలజీ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. నిత్య జీవితంలో ఏ వస్తువులు కొన్నా, అమ్మినా సరైన కొలతలు ఉండేలా కొనుగోలుదారులు, అమ్మకం దారులు జాగ్రత్త పడాలి. కొలతల్లో మోసాలను అరికడుతూ, ఆనందమయ జీవితాలకు కొలతలను పుణాదులుగా చేసుకుందాం. సరైన కొలతలకు విలువ ఇద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందవద్దు - కలెక్టర్ రమేష్

మెదక్, మే, 19 (నేటి నిజం ప్రతినిధి): అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందవద్దని, అధైర్య పడవద్దని, ప్రతి గింజ కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు.బుధవారం చేగుంట మండలం వడియారం, రెడ్డి పల్లి లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో పాటు వర్షాకాల రుతుపవనాలు సమీపిస్తున్నందున ధాన్యం సేకరణ మరింత వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేంద్రానికి ధాన్యం వచ్చిన వెంటనే సరిగ్గా తూకం వేసి లారీల లో లోడ్ చేసిన వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించి వెనువెంటనే టాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు కూడా లారీలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో మిల్లుల వద్ద లారీలను నిలుపుకో వద్దని అవసరమైతే హమాలీ లను ఎక్కువ పెట్టుకోవాలని, మిల్లు సామర్థ్యానికి అనుగుణంగా గోదాములను ఉంచుకోవాలని సూచించారు. రైతులు కూడా తేమ, తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని తేవాలని సూచించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పలని, తడిసిన ధాన్యం సరైన విధానంలో ఆరబెట్టి నిబంధనలు అనుగుణంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ అధికారులు కూడా రైతులకు మరింత అవగాహన కలిగించాలని రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్

సంగారెడ్డి, మే 19 (నేటి నిజం ప్రతినిధి): జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ బుధవారం నాడోక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా బుధవారం ఫస్ట్ ఇయర్ కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు 16,723 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 15,683 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 93.78 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. 1040 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు వెల్లడించారు. డి ఈ సి మెంబర్లు 6, హెచ్ పి సి మెంబర్లు 4, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 8, సిట్టింగ్ స్క్వాడ్స్ 4 పరీక్షా కేంద్రాలను, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఒకటి సందర్శించి పరిశీలించినట్లు పేర్కొన్నారు.

అక్రమ ఎండు గంజాయి రవాణా కేసులలో ముగ్గురు వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు - జిల్లా యస్.పి రమణ కుమార్

సంగారెడ్డి, 19 మే (నేటి నిజం ప్రతినిధి): కోహీర్ పోలీస్ స్టేషన్ లో నిందితులైన ఎ2 సునీల్ బాబన్ షిండే, ఎ3 కమలేష్‌కుమార్ శివమూర్తి శర్మ, ఎ4 అదే రాజు బొలెరో వాహనం నెంబర్ ఓఊ47ూ4023 గల దానిలో రహస్య అరలు తయారు చేసి 140 కిలోల ఎండు గంజాయి (విలువ సుమారు 21,00,000/-)ని తరలిస్తుండగా వాహనాల తనిఖి నిర్వహిస్తున్న కోహీర్ పోలీసులు అట్టి వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, 140 కిలోల ఎండు గంజాయి, 5 మొబైల్ ఫోన్లు మరియు నగదు రూ. 15000/- సీజ్ చేసి, కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ ఉత్తర్వులు ఈ నెల 13 పొంది పీడీ యాక్టును నమోదు చేయడం జరిగింది.

18వ తేదీ నాడు పీడీ యాక్ట్ ఉత్తర్వులను తోట భూపతి సి.ఐ. జహీరాబాద్-టౌన్, రాజశేఖర్ యస్.ఐ. కోహీర్ పి.యస్ మరియు సిబ్బందితో పాటు సంగారెడ్డి సబ్ జైల్ కు వెళ్లి అట్టి ముగ్గురు నిందితులకు పీడీ యాక్ట్ ఉత్తర్వులు అందజేసి, సెంట్రల్ జైల్, చేర్లపల్లి కి తరలించడం జరిగింది.

ఇక ముందు కుడా ఎవరైనా మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) ను రవాణా చేసిన, సేవించిన, నిల్వ ఉంచుకున్న మరియు అమ్మడం, కొనడం చేసే వారందరిపైన పోలీస్ వారి ప్రత్యేక నిఘా వుంచి పీడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుంది. కావున ఇట్టి విషయమై ఎవరు కూడా ముఖ్యంగా యువత డ్రగ్స్ బారినపడి ఆరోగ్యమే కాకుండా జీవితాలు నాశనం చేసుకోవద్దని పోలీసులు అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఏపీ ప్రధాన ఎన్నికల అధికారిగా బాధ్యతలు స్వీకరణ

అమరావతి, మే 19:ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారిగా ముకేష్ కుమార్ మీనా ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్గా కొనసాగుతున్న కె. దయానంద్ నుంచి చార్జ్ తీసుకున్నారు.

ఇటీవల మీనాను కేంద్ర ఎన్నికల సంఘం ఏపీ ప్రధాన ఎన్నికల అధికారిగా నియమించింది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ జారీ చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారిగా వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు.

ప్రస్తుతం ఆయన వాణిజ్య పన్నులు, చేనేత జౌళి, ఆహార పరిశ్రమల శాఖ కార్యదర్శిగాగా కొనసాగుతున్నారు.

గతంలో రాజ్ భవన్ కార్యదర్శిగా పనిచేసి గవర్నర్ అభినందనలు అందుకున్నారు. మరో రెండేళ్లలో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తాడన్న నమ్మకంతో మీనాను ఏపీ ఎన్నికల ప్రధానాధికారిగా నియమించింది.

మెకనిజమ్‌కు అదనపు అధికారాలను ప్రదానంచేసేందుకు ప్రక్రియ

న్యూఢిల్లీ, మే 19:హోల్డింగ్/ పేరెంట్ పబ్లిక్ సెక్టర్ ఎంటర్ ప్రైజెస్ (పిఎస్ఇ స్) యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కు పెట్టుబడి ఉపసంహరణ (వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ మరియు మైనారిటీ వాటా విక్రయం.. ఈ రెండిటి కి కూడా ను) లేదా వాటి సహాయక కంపెనీల ను (సబ్సిడియరిస్) / యూనిట్ ల ను మూసివేసే / జాయింట్ వెంచర్ (జేవీ స్) లో స్టేక్ ను సిఫారసు చేసే మరియు ఆల్టర్నటివ్ మెకనిజమ్ కు అదనపు అధికారాల ను దత్తం చేయడం కోసం అవసరపడే ప్రక్రియ ను మొదలుపెట్టే అధికారాన్ని దఖలుపరచే ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. మంత్రిమండలి ఆల్టర్నటివ్ మెకనిజమ్ కు పెట్టుబడి ఉపసంహరణ (వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ మరియు మైనారిటీ వాటా విక్రయం.. ఈ రెండిటి కి కూడాను) / సహాయక కంపెనీ లు/ యూనిట్ ల ను మూసివేసే/ హోల్డింగ్/ పేరెంట్ పిఎస్ఇ స్ యొక్క జేవీ స్ లో ఎక్విటీ ని విక్రయించడం కోసం 'సైద్ధాంతిక' అనుమోదాన్ని ప్రదానం చేసే అధికారాల ను కూడా ఇచ్చింది; దీనిలో మహారత్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ యొక్క పెట్టుబడి ఉపసంహరణ (మైనారిటీ వాటా విక్రయాన్ని మినహాయించి) ను చేర్చడం జరుగలేదు, అది వాటి కి పేరెంట్ /హోల్డింగ్ పబ్లిక్ సెక్టర్ ఎంటర్ ప్రైజెస్ ల ద్వారా పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియ ను సమీక్షించడం కోసం ఇవ్వడం జరిగింది.

పబ్లిక్ సెక్టర్ ఎంటర్ ప్రైజెస్ (పిఎస్ఇ స్) అనుసరించవలసిన వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ లావాదేవీ లు/ మూసివేసే ప్రక్రియ స్పష్టం గా ఉండాలి. అది కాంపిటిటివ్ బిడ్డింగ్ యొక్క సిద్ధాంతాల పై ఆధారపడి ఉండాలి. అంతే కాక, నిర్ధారించినటువంటి మార్గదర్శక సిద్ధాంతాల కు తుల తూగాలి కూడా ను. వ్యూహాత్మక పెట్టుబడి ఉపసంహరణ కోసం ఇటువంటి మార్గదర్శక సిద్ధాంతాల ను డిపార్ట్ మెంట్ ఆఫ్ ఇన్ వెస్ట్ మెంట్ ఎండ్ పబ్లిక్ ఎసెట్ మేనేజ్ మెంట్ (డిఐపిఎఎమ్) ఖాయం చేస్తుంది. మూసివేత ల విషయం లో అవలంభించవలసిన మార్గదర్శక సిద్ధాంతాల ను డిపార్ట్ మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ (డిపిఇ) జారీ చేస్తుంది.

ప్రస్తుతం, హోల్డింగ్/ పేరెంట్ పిఎస్ఇ ల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లకు మహారత్న, నవరత్న మరియు మినీరత్న కేటగిరీల లో భాగం గా ఫైనాన్షియల్ జాయింట్ వెంచర్ లను మరియు పూర్తి యాజమాన్యం కలిగిన సహాయక కంపెనీల స్థాపన కోసం ఎక్విటీ పెట్టుబడి ని పెట్టడాని కి మరియు నికర విలువ తాలూకు కొన్ని గరిష్ఠ పరిమితుల కు లోబడి విలీనం/ స్వాధీనం సంబంధిత కొన్ని విశేష అధికారాల ను అప్పగించడం జరిగింది. అయినప్పటికీ, మహారత్న పిఎస్ఇ లకు వాటి సహాయక కంపెనీల లో ఉన్న వాటా లో మైనారిటీ వాటా ను ఉపసంహరించడం కోసం ఇచ్చినటువంటి కొన్ని పరిమిత అధికారాలు వినా, బోర్డు దగ్గర తన సహాయక కంపెనీ లు /యూనిట్ లు/జాయింట్ వెంచర్ లలో వాటా ను ఉపసంహరించుకొనేటటువంటి /మూసివేసేటటువంటి అధికారాలు మాత్రం లేవు. ఈ కారణం గా, హోల్డింగ్/ పేరెంట్ సిపిఎస్ఇ స్ కు పెట్టుబడి ఉపసంహరణ కు (వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ మరియు మైనారిటీ వాటా విక్రయం రెండూ)/వాటి సహాయక కంపెనీలు యూనిట్ ల ను మూసివేసే లేదా నిర్వహణ సంబంధి ఆకారానికి భిన్నం గా ఏదైనా జాయింట్ వెంచర్ లో వాటి యొక్క వాటా ను విక్రయించడం/ ఈ విధమైన సహాయక కంపెనీ లు మొదలైన వాటిలో పెట్టిన పెట్టుబడి యొక్క వ్యవహారం లో మంత్రివర్గం / ఆర్థిక వ్యవహారాల పై ఏర్పాటైన మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదం తెలపవలసిన అవసరం ఉంటూ వచ్చింది. నూతన పిఎస్ఇ విధానం, 2021 యొక్క భావన కు అనుగుణం గా, ప్రభుత్వ పిఎస్ఇ ల ఉనికి ని వీలైనంత మేర తగ్గించడం కోసం మరియు కార్యాచరణ పరమైన ఆవశ్యకత కోసం, ఈ నిర్ణయం మాధ్యమం ద్వారా ఈ వ్యవహారం లో అదనపున అధికారాల ను ప్రదానం చేయడమైంది. ఈ ప్రతిపాదన లోని ఉద్దేశ్యం ఏమిటి అంటే అది పిఎస్ఇ ల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కు నిర్ణయాలు తీసుకోవడం లో ఎక్కువ స్వతంత్రప్రతిపత్తి ని ఇచ్చి మరియు సహాయక కంపెనీ లు/యూనిట్ లు లేదా జాయింట్ వెంచర్ స్ లో వాటి పెట్టుబడి ని సకాలం లో సిఫారసు చేయడం ద్వారా పిఎస్ఇ ల పనితీరు లో మెరుగుదల కు తోడ్పడాలి అనేదే. అదే జరిగితే పిఎస్ఇ లు వాటి సహాయక కంపెనీ లు/ యూనిట్ లు/ లేదా జెవి లను సరైన కాలం లో గాని లేదా నష్టాల లో నడుస్తున్న అటువంటి లేదా తగిన సామర్థ్యం లేనటువంటి వాటి సహాయక కంపెనీ లు/ యూనిట్ లు/ లేదా జెవి లను మూసివేసి తమ పెట్టుబడి ని నగదు గా మార్చుకోగలుగుతాయి. తత్ఫలితం గా పిఎస్ఇ రంగం లోని వాణిజ్య సంస్థలు వేగవంతమైన నిర్ణయాల ను తీసుకోగలిగి మరి స్ వ్యర్థమైన నిర్వహణ సంబంధి వ్యయాన్ని/ ఆర్థికపరమైన వ్యయాన్ని తగ్గించుకొనేందుకు వీలు చిక్కుతుంది.

ఇండస్ట్రీ కనెక్ట్ విత్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కాన్ క్లేవ్"ను ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా

న్యూఢిల్లీ, మే 19:న్యూఢిల్లీ లోని హాబిటాట్ వరల్డ్, ఇండియా హాబిటాట్ సెంటర్ లో " డిసిపిసి ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ కనెక్ట్ విత్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కాన్ క్లేవ్"ను కేంద్ర రసాయనాలు , ఎరువులు, కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబాప్రారంభించారు. కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ విభాగం (డిసిపిసి) ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

కనుగొన్న విషయాలను ప్రదర్శించ డానికి, తగిన పరిశ్రమ భాగస్వామిని గుర్తించడానికి, పరిశ్రమ భవిష్యత్తు ఆవశ్యకతలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో డిసిపిసి ,సిపెట్ ప్రయత్నాలను అభినందిస్తూ, ఎనర్జీ ఎఫిషియెన్సీ డివైజెస్, వేస్ట్ మేనేజ్ మెంట్, రీసైక్లింగ్, స్మార్ట్ పాలిమర్స్, హెల్త్ కేర్ లో పాలిమర్స్ మొదలైన రంగాలలో సిఒఇ లు పనిచేస్తున్నాయని, తద్వారా టెక్నాలజీ స్వదేశీకరణకు దోహదపడుతుందని అన్నారు. అందువల్ల, స్టార్టప్‌లు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టుల పరిశోధన ఫలితాలు భారతదేశాన్ని స్వదేశీ సాంకేతికతలకు కేంద్రంగామారుస్తాయని, . బయో మెడికల్ డివైజ్‌లు, బొమ్మల వంటి ప్రాజెక్ట్‌లను భారతదేశాన్ని తక్కువ దిగుమతిపై ఆధారపడేలాచేస్తాయని,తద్వారా మనకు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తాయని ఆయన అన్నారు.భాగస్వాముల మధ్య సహకారానికి ఉన్న ప్రాముఖ్యాన్ని ప్రస్తావిస్తూ, "పరిశ్రమలు

విద్యారంగం కలిసి పని చేయడమే కాకుండా, కలిసి అభివృద్ధి చెందడం కూడా ఎంతో కీలక మని శ్రీ భగవంత్ ఖుబా అన్నారు.జ్ఞానాన్ని సృష్టించడం ,దాని వాణిజ్యీకరణ అనేది ఒక నది కి రెండు చివరల వంటిదని, ఇది అన్ని వాటాదారుల మధ్య క్రమమైన పరస్పర చర్యల ద్వారా కలిసి ఉండాలని అన్నారు. క్లైజెన్ అనే జపనీస్ భావనను వర్తింపజేయాలని, దేశంలో పరిశోధన ,సృజనాత్మకత ల సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి సైలోలలో పనిచేయడాన్ని విరమించుకోవాలని ఆయన వాటాదారులందరినీ కోరారు.

ఎక్స లెన్స్ ను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.సంక్లిష్టమైన పారిశ్రామిక సమస్యలకు సుస్థిరమైన , ప్రత్యామ్నాయ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి , సాంకేతిక పరిజ్ఞానం విధాన పరిశోధనలో సహకార పరిశోధన అభివృద్ధి ప్రయత్నాల ద్వారా వారికి మద్దతు ఇవ్వడానికి ఒక దార్శనికతతో పరిశోధనను చేపట్టాలని ఆయన వేదికపై ఉన్న శాస్త్రవేత్తలను అభ్యర్థించారు. ''ఈ పరిశోధన వాణిజ్యీకరణను సృష్టించడానికి పరిశ్రమ పుష్ తదుపరి దశను ఎనేబుల్ చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఇందుకు సంబంధించి పరిశ్రమ అవసరాలను తెలుసుకోవడం కోసం ఇటువంటి కాన్ క్లేవ్ లు, ఇంటరాక్షన్ లు ఉపయోగకరంగా మారతాయి" అని ఎవనిటతీజీ మంత్రి అన్నారు.

మన ప్రధాన మంత్రి ఇచ్చిన అత్మనిర్భర్ పిలుపును పునరుద్ఘాటిస్తూ, "భారత దేశానికి నైపుణ్యం ఉన్న మానవ వనరులకు ఎలాంటి కొరత లేదు, పరిశ్రమలను ఆకర్షించడానికి, మన ఉత్పత్తులను ప్రపంచ స్థాయిలో మార్కెట్ చేయడానికి ప్ర భుత్వం అనేక

చర్యలు తీసుకుంటోంది.భారత ప్రభుత్వం పరిశ్రమ సమస్యల పట్ల సున్నితంగా ఉంటుంది . సంస్థలు , ప్రక్రియలను ప్రోత్సహించడం, నిధులు సమకూర్చడం ,స్థాపించడం ద్వారా వాటికి మద్దతు ఇవ్వాలనుకుంటుంది. ఇది మన దేశాన్ని ఆర్థికాభివృద్ధి దిశగా నడిపిస్తుంది" అన్నారు.

మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాలను (కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్) కార్యదర్శి శ్రీమతి ఆర్తి అహుజా తెలియజేశారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ ఆర్ అండ్ డిని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసం ఈ పథకాన్ని అమలు చేస్తోంది . 2011 నుంచి వివిధ ప్రముఖ ప్రభుత్వ సంస్థల్లో 13 సిఒఇలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ నిధులతో కూడిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తో పాటు, పరిశ్రమల అవసరాల కోసం దేశంలోని ఇతర ప్రయోగశాలలు ,సంస్థల సామర్థ్యాన్ని కూడా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈరోజు రిగిన కార్యక్రమంలో సిపెట్ ఇ-న్యూస్ లెటర్ తో పాటు పోర్టల్ ఫర్ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ (సిఒఇ) ను, ఇండస్ట్రీ కనెక్ట్ ను కూడా శ్రీ భగవంత్ ఖుబా ప్రారంభించారు.

ప్రారంభ కార్యక్రమం తరువాత, క్రింది అంశాలపై ఒక టెక్నికల్ సెషన్ నిర్వహించారు.బయో ఇంజినీరింగ్డ్ పాలిమరిక్ సిస్టమ్స్, పాలిమర్స్ ఆధారిత బయో మెడికల్ డివైజెస్, పాలిమర్ ఆధారిత టాయ్స్ ,అడ్వాన్స్ డ్ పాలిమర్స్ అండ్ కాంపోజిట్ లు.

వివిధ సీఓఈల శాస్త్రవేత్తలు తాము కనుగొన్న ఫలితాలపై పారిశ్రామికవేత్తలకు ప్రజంటేషన్ ఇచ్చారు. సిపెట్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ (డాక్టర్) శిశిర్ సిన్హా ధన్యవాదాలు తెలిపారు.ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, రీసెర్చ్ స్కాలర్స్, సిపెట్ సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పరిశ్రమలు, సంఘాలు ఈ సదస్సులో భౌతికంగా, వర్చువల్ గా పాల్గొన్నారు.

రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల విపత్తు నిర్వహణ శాఖల సహాయ కమిషనర్లు మరియు కార్యదర్శుల వార్షిక సదస్సు ప్రారంభం

హైదరాబాద్, మే 19:రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల విపత్తు నిర్వహణ శాఖల రిలీఫ్ కమిషనర్లు మరియు కార్యదర్శుల వార్షిక సదస్సు ను కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. రాబోయే నైరుతి రుతుపవనాల కాలంలో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల సంసిద్ధతను సమీక్షించడానికి ఈ రెండు రోజుల సదస్సును నిర్వహిస్తున్నారు. కోవిడ్ -19 మహమ్మారి కారణంగా రెండేళ్ల విరామం తర్వాత ఈ కాన్ఫరెన్స్ భౌతిక విధానంలో జరుగుతోంది.

సదస్సును కేంద్ర హోంశాఖ కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన హోంశాఖ కార్యదర్శి వరదలు, తుఫానులు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏడాది పొడవునా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను 24లీ7 సౌకర్యాలను అభివృద్ధి చేసి పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రతిస్పందన ప్రణాళిక సిద్ధం చేసి, సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. విపత్తుల వల్ల ప్రస్తుత తరాలకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా కలిగే నష్టాలు నివారించడానికి దీర్ఘకాలికంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచనను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

గత కొన్ని సంవత్సరాలుగా అమలు చేస్తున్న విపత్తు నిర్వహణ వ్యవస్థ చర్యల వల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజలకు కలుగుతున్న నష్టం గణనీయంగా తగ్గిందని కేంద్ర హోంశాఖ కార్యదర్శి పేర్కొన్నారు. 2014 తర్వాత విపత్తు నిర్వహణ విధానం లో పెద్ద మార్పు వచ్చిందని కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అంతకుముందు విపత్తు నిర్వహణ విధానం కేవలం సహాయ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమైందని అన్నారు. అయితే ఇప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించే అంశానికి విపత్తు నిర్వహణ విధానం ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. వేడిగాలులు, పిడుగులు వంటి ఘటనలు జరిగినప్పుడు వీలైనంత వరకు ప్రాణ నష్టం తగ్గించాలని కేంద్ర హోంమంత్రి సూచించారని అన్నారు. నష్టాలను మరింత తగ్గించడానికి సరైన చర్యలు తీసుకోవడం, వనరులను సకాలంలో సమకూర్చుకునే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రాణనష్టాన్ని దాదాపు సున్నా కి తగ్గించే లక్ష్యంతో ప్రమాద స్థాయిని తగ్గించడానికి, తక్షణ ఉపశమనానికి ప్రయత్నాలను పెంచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

విపత్తు సమయంలో రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు మొదటగా స్పందిస్తాయని కేంద్ర హోంశాఖ కార్యదర్శి అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పట్టణ స్థానిక సంస్థలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు, అగ్నిమాపక సేవ మరియు పౌర రక్షణ సేవల సామర్థ్యాన్ని పెంచాలని ఆయన రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో నగర, జిల్లా స్థాయిలలో సామర్థ్యాలను పెంపొందించే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

ఇటీవలి కాలంలో వరదలతో పాటు తుఫానులు , అడవుల్లో మంటలు, వేడి గాలుల పరిస్థితులు మరియు పిడుగుపాట్లు ఎక్కువగా వస్తున్నాయని కేంద్ర హోంశాఖ కార్యదర్శి తెలిపారు. వీటిని నివారించి ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన విపత్తు నిర్వహణ వ్యవస్థ, కీలక సంస్థల మధ్య సమన్వయాన్ని సమన్వయాన్ని సాధించాలని ఆయన అన్నారు. స్థానిక, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చునని అన్నారు.

వివిధ విపత్తులను ఎదుర్కొనేందుకు రూపొందించి అమలు చేస్తున్న వివిధ చర్యలను వివిధ రాష్ట్రాలు సదస్సులో వివరిస్తాయి. ఉత్తమ నిర్వహణ అభ్యాస

10 నకిలీ సంస్థల పేరుతో 160 కోట్లకు పైగా ఐటీసీ ని మోసపూరితంగా పొందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన గురుగ్రామ్ డీజీసీఐ

న్యూఢిల్లీ, మే 19:ఉనికిలో లేని, నకిలీ సంస్థల పేరుతో వివిధ సంస్థలు/ వ్యాపారులు / టోకు వ్యాపారులతో కుమ్మక్కై 160 కోట్ల రూపాయల ఐటీసీని పొంది అక్రమంగా వినియోగించిన ఒక కేసును హర్యానా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీసీఐ) గురుగ్రామ్ జోనల్ యూనిట్ గుర్తించింది.

అందిన సమాచారాన్ని పరిశీలించి, విశ్లేషించి రంగంలోకి దిగిన గురుగ్రామ్ జోనల్ యూనిట్ అధికారులు , డ్రై ఫ్రూట్స్ ను దిగుమతి చేసుకుని, హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్న ఒక వ్యాపారి అక్రమాలకు పాల్పడ్డాడని గుర్తించారు. దిగుమతులపై ఐజీఎస్టీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను పొందిన సదరు వ్యాపారి మనుగడలో లేని వివిధ సంస్థల పేరిట ఇన్‌వాయిస్‌లను జారీ చేసి దిగుమతి చేసుకున్న వస్తువులను బహిరంగ మార్కెట్‌లో చిల్లర వర్తకుల ద్వారా విక్రయించాడు. ఇన్‌వాయిస్‌లు జారీ అయిన సంస్థల్లో ఎక్కువ శాతం మనుగడలో లేవని/ నకిలీవని (జీఎస్టీ పోర్టల్‌లో వివిధ హెచ్ఎస్ఎన్ లుగా నమోదయ్యాయి) అధికారులు గుర్తించారు. ఈ సంస్థలు ఎటువంటి వస్తువులను సరఫరా చేయకుండా మోసపూరితంగా ఐటీసీ పొందేందుకు గుడ్‌లెస్ ఇన్‌వాయిస్‌లను జారీ చేశాయని అధికారులు గుర్తించారు. సీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 122 (తి) (తితి) కింద వ్యాపారి బాధ్యత వహించాల్సి ఉంటుంది, దీని పర్యవసానంగా వ్యాపారి ఇప్పటి వరకు 5 కోట్ల రూపాయలను డిపాజిట్ చేయడం జరిగింది. , ఈ విషయంలో అదనపు రికవరీ ఉంటుందని అంచనా వేయబడింది.

మొత్తం మీద ఇంతవరకు ఇటువంటి మోసపూరిత కార్యకలాపాలకు దిగిన 10 నకిలీ సంస్థలను అధికారులు గుర్తించారు. వీటి ద్వారా 160 కోట్ల రూపాయల మేరకు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ దుర్వినియోగం జరిగిందని అంచనా వేశారు. సదరు వ్యాపారి జారీచేసిన ఇన్వార్డ్‌ల ఆధారంగా ఇతర నకిలీ/రద్దు చేయబడిన మూలాల ద్వారా ఈ మోసం జరిగిందని విచారణ చేపట్టారు. వ్యాపారి అసలు వస్తువులను సరఫరా చేయకుండానే సుంకం చెల్లించిన ఇన్‌వాయిస్‌లు జారీ చేసి ప్రాథమికంగా 26.3 కోట్ల రూపాయల మేరకు అవకతవకలకు పాల్పడిన సంస్థ కంట్రోలర్ గ పవన్ కుమార్ శర్మ వ్యవహరిస్తున్నారు. ఇదే పవన్ శర్మ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ దుర్వినియోగం చేసిన మరో సంస్థ మెసర్స్ పవన్ ట్రేడర్స్‌కు యజమానిగా కూడా వ్యవహరిస్తున్నారు.

ఐటీసీ దుర్వినియోగం కేసులో పవన్ కుమార్ శర్మను , సీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 132లోని సబ్‌సెక్షన్ (1)లోని క్లాజ్ (బి) (సి), సీజీఎస్టీ చట్టం, 2017లోని సెక్షన్ 69 నిబంధనల ప్రకారం అరెస్టు చేసి పాటియాలా హౌస్ కోర్టు సీఎంఎం ముందు 13.05.2022న హాజరుపరిచారు. కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ఆదేశాలు జారీ చేసింది.

భారతదేశంలో విదేశీ సినిమాల షూటింగ్‌లు ఊపందుకున్నాయి, కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ భారీ ప్రోత్సాహకాలు

న్యూఢిల్లీ, మే 19:కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ఈరోజు కేన్స్ ఫిల్మ్ మార్కెట్ 'మార్చే దు ఫిల్మ్'లో ఇండియా పెవిలియన్‌ను ప్రారంభించారు. విదేశీ చలనచిత్ర నిర్మాతలకు భారతదేశాన్ని ఇష్టమైన గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ఈ రోజు విదేశీ చిత్రాల షూటింగ్‌లను మరియు భారతదేశంతో విదేశీ సహ-నిర్మాణాలను ప్రోత్సహించడానికి రెండు పథకాలను ఆవిష్కరించారు. ఆడియో-విజువల్ కో-ప్రొడక్షన్ కోసం ప్రోత్సాహక పథకం మరియు భారతదేశంలో విదేశీ చిత్రాల షూటింగ్ కోసం ప్రోత్సాహక పథకం అనే రెండు పథకాలు భారతీయ మీడియా మరియు వినోద పరిశ్రమ యొక్క సామర్థ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో ఉన్నాయి.

ప్రోత్సాహకాల అంశాల గురించి మాట్లాడుతూ అధికారిక సహ-నిర్మాణాల కోసం అంతర్జాతీయ చలనచిత్ర నిర్మాణ సంస్థలు భారతదేశంలోని అర్హత వ్యయంపై గరిష్టంగా 2 కోట్ల రూపాయలకు లోబడి 30% వరకు రీయింబర్స్‌మెంట్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చని శ్రీ ఠాకూర్ తెలియజేసారు. భారతదేశంలో 15% లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బందిని నియమించినందుకు అదనపు రీయింబర్స్‌మెంట్ మంజూరు చేయబడినందున భారతదేశంలో షూటింగ్ చేసే విదేశీ చలనచిత్రాలు గరిష్టంగా రూ.50 లక్షల (యూఎస్‌డి 65,000) వరకు అదనపు 5% బోనస్‌ను క్లెయిమ్ చేయవచ్చు. ఈ పథకాలు భారతదేశంతో ప్రపంచ సహకారానికి ప్రోత్సాహాన్ని అందిస్తాయి మరియు విదేశీ చిత్ర నిర్మాతల నుండి పెట్టుబడులను ఆకర్షిస్తాయి మరియు భారతదేశాన్ని చిత్రీకరణ గమ్యస్థానంగా ప్రమోట్ చేయడంలో సహాయపడతాయని మంత్రి చెప్పారు. (పథకం యొక్క వివరాలు దిగువ అనుబంధం 1లో ఉన్నాయి)

భారతీయ సినిమాకు చెందిన లోతైన సామాజిక మూలాలపై శ్రీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ " భారతీయ సినిమాలో సృజనాత్మకత, శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలు సామాజిక మరియు జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాల పట్ల సున్నితంగా వ్యవహరించడంతో చేతులు కలిపి అభివృద్ధి చెందాయని అన్నారు. "భారతీయ ప్రజల విలువలు, నమ్మకాలు మరియు అనుభవాలను ప్రతిబింబిస్తూనే, భారతీయ సినిమా వారి ఆశలు, కలలు మరియు విజయాలను కూడా ప్రదర్శించింది. భారతీయ సంస్కృతిలో పాతుకుపోయినప్పటికీ, భారతీయ చలనచిత్ర పరిశ్రమ విశ్వవ్యాప్త పాత్రను పొందే స్థాయికి ఎదిగింది. మరియు మన పాత కథలను భద్రపరుస్తూ, భారతీయ చలనచిత్ర నిర్మాతలు సాంకేతికతను ఉపయోగించడం ద్వారా తమ కథా కళలో కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారు" అని మంత్రి తెలిపారు. భారతీయ సినిమా అంటే 6000 ఏళ్ల నాగరికత మాత్రమే కాదు, 1.3 బిలియన్ కథల కథ మాత్రమే కాదు, మానవ ప్రతిభ, విజయం మరియు నవ భారత పథం మీ కటకం ద్వారా వివరించబడిన కథ అని మంత్రి వ్యాఖ్యానించారు.

"భారత్ కా సినిమా, దౌర్నా చాహ్తే హై, ఉద్నా చాహ్తే హై, బాస్ రుక్నా నహీ చాహ్తే", 'యే జవానీ హై దివానీ' సినిమాలోని డైలాగ్‌ను పారాఫ్రేజ్ చేస్తూ, అందమైన ప్రయాణం ద్వారా భారతీయ సినిమా ప్రపంచ చలనచిత్ర నిర్మాతలను కూడా ప్రేరేపించిందని శ్రీ ఠాకూర్ అన్నారు. వారి స్ఫూర్తితో భారతదేశంలో కళలు మరియు చలనచిత్రాలను రూపొందించడానికి 2020 ఉత్తమ సమయం అని మంత్రి తెలిపారు.

భారతీయ సినిమా ఒక నమూనా మార్పుకు లోనవుతోంది, "గత కొన్ని సంవత్సరాలుగా, స్ట్రీమింగ్ విప్లవం దేశాన్ని తుఫానుగా తీసుకుంది మరియు డిజిటల్/ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌ల జనాదరణ చలనచిత్రాలను సృష్టించడం, పంపిణీ చేయడం మరియు వినియోగించడం మారింది. ప్రపంచ మరియు భారతీయ సినిమా వినియోగదారులకు గతంలో కంటే ఎక్కువ ఎంపిక ఉందన్నారు.

భారతదేశాన్ని ఇష్టమైన చిత్రీకరణ గమ్యస్థానంగా మార్చాలనే ప్రభుత్వ బలమైన ఉద్దేశ్యంపై శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ, "మనకు బలమైన మేధో సంపత్తి పాలన ఉంది మరియు డిజిటల్ మాధ్యమం ఇప్పుడు థియేటర్లు మరియు సినిమాల వంటి ఇతర స్థిరమైన వినియోగం మరియు వ్యాప్తి విధానాలను పూర్తి చేస్తుంది. ఇది మునుపెన్నడూ లేని విధంగా వినియోగదారుల ఎంపిక యొక్క ప్రజాస్వామ్యీకరణకు దారితీసింది మరియు సృజనాత్మక పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం ద్వారా మా ప్రభుత్వం దీనిని సంరక్షించాలనే ఉద్దేశ్యంతో ఉంది.

భారతదేశ చలనచిత్ర పునరుద్ధరణ పనుల స్థాయికి సంబంధించి శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ, నేషనల్ ఫిల్మ్ హెరిటేజ్ మిషన్ కింద ప్రభుత్వం ప్రపంచంలోనే అతిపెద్ద చలనచిత్ర పునరుద్ధరణ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిందని, ఈ డ్రైవ్‌లో భాగంగా, భాషలు మరియు శైలులలో 2200 సినిమాలు పూర్వ వైభవానికి పునరుద్ధరిస్తాయని చెప్పారు.

ఇండియా పెవిలియన్‌కు అభినందనలు తెలుపుతూ శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ "ఇండియా పెవిలియన్ ఓ మైలురాయి వంటింది. ఈ రోజు మీ విశ్వాసం మరియు ప్రయాస్‌తో మాత్రమే, ఇది రేపటి భారతీయ కలలకు మార్గదర్శకం అవుతుంది" అని అన్నారు. ఇండియా పెవిలియన్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 53వ ఎడిషన్ అధికారిక పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. (అనుబంధం 2)

ఈ సందర్భంగా నటి శ్రీమతి తమన్నా భాటియా మాట్లాడుతూ భారతదేశం చాలా సంవత్సరాలుగా ప్రపంచ చలనచిత్ర పరిశ్రమకు తన వంతు సహకారం అందించిందని, ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన 75 వ సంవత్సరంలో భారతదేశంతో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ భాగస్వామ్యం చేయడం నిజంగా ఐకానిక్ అని అన్నారు. భారతదేశం అనేక కథల భూమి అని మరియు అట్టడుగు స్థాయి నుండి వచ్చిన ఈ కథలు ప్రపంచ ప్రాముఖ్యతకు అర్హమైనవి అని నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ అన్నారు. 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా కేన్స్‌లో భారతదేశం వెలుగులోకి రావడం గర్వించదగ్గ ఘట్టమని, భారతీయ సినిమా గొప్పతనాన్ని తలపిస్తున్నదని, కేన్స్‌లో ఈ విజయం ఒక ప్రారంభం మాత్రమేనని నటి దీపికా పదుకొణె వ్యాఖ్యానించారు

శ్రీ శేఖర్ కపూర్ మాట్లాడుతూ భారతదేశం కథల భూమి అని, ఇప్పుడు భారతీయ సంస్కృతి పశ్చిమ పీఠభూమిగా సినిమాల్లో ప్రధాన సంస్కృతిగా మారుతుందని అన్నారు. శ్రీ ప్రసూన్ జోషి చలనచిత్ర నిర్మాణం చాలా సులభమైన ప్రక్రియగా మారాల్సిన అవసరం ఉందని, తద్వారా చిన్న పట్టణాల నుండి వర్ధమాన చిత్రనిర్మాతలు తమ దృష్టిని వాస్తవికత వైపుకు మళ్లించే శక్తిని పొందుతారని ప్రశంసించారు.

శ్రీ పూజా హెగ్డే మాట్లాడుతూ బ్రాండ్ ఇండియాలో భాగంగా తాను ఉండడం గౌరవంగా భావిస్తున్నానని, భారతదేశం గౌరవనీయమైన దేశం కావడమే భారతదేశం సరైన శబ్దాలు చేస్తుందనడానికి రుజువు అని అన్నారు. శ్రీమతి వాణీ త్రిపాఠి సినిమాల్లో భారతీయ మహిళలు పోషిస్తున్న పాత్ర గురించి వ్యాఖ్యానించారు మరియు దీపిక జ్యూరీ మెంబర్‌గా నిరూపించబడినందున ఈ రోజు భారతదేశ మహిళలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. శ్రీ ఆర్.మాధవన్, శ్రీ ఎ.ఆర్. రెహమాన్, శ్రీమతి ఊర్వశి రౌటేలా, శ్రీ మామే ఖాన్ మరియు ఐడబి కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డిఆర్డిఓ, భారత నావికా దళం దేశీయంగా అభివృద్ధి చేసిన నౌకాదళ నిరోధక క్షిపణి తొలి గగనతల పరీక్షను ఒడిశా తీరం నుండి విజయవంతం

న్యూఢిల్లీ, మే 19:డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డిఓ), భారత నావికా దళం మే 18, 2022న ఒడిశా తీరంలోని చండీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్) నుండి నావల్ హెలికాప్టర్ నుండి స్వదేశీంగా అభివృద్ధి చేసిన నావల్ యాంటీ షిప్ మిస్సైల్ తొలి గగనతల -పరీక్షను విజయవంతంగా నిర్వహించాయి. మిషన్ దాని అన్ని లక్ష్యాలను ఛేదించింది. ఇది భారత నావికాదళం కోసం స్వదేశీ గగనతల ప్రయోగ నిరోధక క్షిపణి వ్యవస్థ.క్షిపణి లక్షిత సముద్రపు స్కిమ్మింగ్ పథాన్ని అనుసరించింది, అధిక స్థాయి ఖచ్చితత్వంతో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంది, నియంత్రణ, మార్గదర్శకత్వం, మిషన్ అల్గారిథమ్‌లను ధృవీకరించింది. అన్ని ఉప వ్యవస్థలు సంతృప్తికరంగా పనిచేశాయి. పరీక్ష పరిధి, ఇంపాక్ట్ పాయింట్ దగ్గర అమర్చిన సెన్సార్లు క్షిపణి పథాన్ని ట్రాక్ చేసాయి. అన్ని దశలను సంగ్రహించాయి.

హెలికాప్టర్ కోసం దేశీంగా అభివృద్ధి చేసిన లాంచర్‌తో సహా క్షిపణి అనేక కొత్త సాంకేతికతలను ఉపయోగించింది, క్షిపణి మార్గదర్శక వ్యవస్థలో అత్యాధునిక నావిగేషన్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్ ఉన్నాయి. పరీక్షను డిఆర్డిఓ, ఇండియన్ నేవీ సీనియర్ అధికారులు వీక్షించారు.

తొలి డెవలప్‌మెంటల్ ఫ్లైట్ టెస్ట్ కోసం డిఆర్డిఓ, ఇండియన్ నేవీ, అనుబంధ బృందాలను రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. క్షిపణి వ్యవస్థల స్వదేశీ రూపకల్పన, అభివృద్ధిలో భారతదేశం ఉన్నత స్థాయి సామర్థ్యాన్ని సాధించిందని ఆయన అన్నారు. మిషన్ లక్ష్యాలను విజయవంతంగా రుజువు చేయడం కోసం ప్రాజెక్ట్ బృందం కృషిని రక్షణ శాఖ కార్యదర్శి, డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి అభినందించారు. ప్రాజెక్ట్‌కు మద్దతు ఇచ్చినందుకు భారత నావికాదళం, నావల్ ఫ్లైట్ టెస్ట్ స్క్వాడ్రన్‌ను ఆయన అభినందించారు.

డాక్టర్లు, నర్సులు మరియు పారామెడిక్స్ కోసం నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ (ఎన్ఈఎల్ఎస్) కోర్సులను ప్రారంభించిన డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్.

హైదరాబాద్, మే 19:కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈరోజు వైద్యులు, నర్సులు మరియు పారామెడిక్స్ కోసం నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ (ఎన్ఈఎల్ఎస్) కోర్సులను ప్రారంభించారు. శిక్షణా మాడ్యూల్స్‌తో పాటు, ఎన్ఈఎల్ఎస్ కోర్సును అమలు చేయడానికి అన్ని రాష్ట్రాలు/ యూటీలలో శిక్షణా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం మరియు ఆసుపత్రుల అత్యవసర విభాగాలు మరియు అంబులెన్స్ సేవలలో పనిచేసే వైద్యులు, నర్సులు మరియు పారామెడిక్స్‌లకు శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల కేడర్‌ను రూపొందించడం కూడా ప్రోగ్రామ్‌లో ఉంది.

ఇప్పటి వరకు దేశంలోని ఆరోగ్య సంరక్షణ నిపుణులు విదేశీ మాడ్యూల్స్ మరియు చెల్లింపు కోర్సులపై ఆధారపడవలసి వచ్చింది. ఇవి ఖరీదైనవి మాత్రమే కాకుండా, మన జనాభా యొక్క అవసరాలు మరియు ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకోకుండా కొన్ని అత్యవసర పరిస్థితులకు పరిమితం చేయబడ్డాయి. . "అందుకే, గౌరవనీయులైన ప్రధానమంత్రి 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' విధానాన్ని గ్రహించి ఎన్ఈఎల్ఎస్ భారతీయ విధానానికి ఆధారంగా మరియు భారతదేశంలో అభివృద్ధి చేయబడిన ప్రామాణిక పాఠ్యాంశాలను అందిస్తుంది" అని ఆమె పేర్కొన్నారు.

కోవిడ్-19 మరియు నాన్-కోవిడ్ ఎసెన్షియల్ హెల్త్ సర్వీసెస్ డెలివరీని నిరంతరం బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ చెప్పారు. మెడికల్ ఎమర్జెన్సీలను నిర్వహించడానికి సంసిద్ధత సామర్థ్యాలను పెంచడం మరియు తద్వారా నష్టాన్ని తగ్గించడం మరియు విలువైన ప్రాణాలను రక్షించడం వంటి లక్ష్యంతో ఇవి పనిచేస్తాయి.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ " గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ ఎల్లప్పుడూ పౌరులకు సరసమైన మరియు ఉత్తమమైన నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించాలని ఆకాంక్షిస్తారు. దేశంలో ఏ ప్రాంతంలోనైనా ప్రమాదం, అత్యవసర లేదా గాయం సంభవించిన బాధితుల సంరక్షణ కోసం సాంకేతికత ద్వారా ప్రారంభించబడిన ప్రపంచ స్థాయి, సమర్థవంతమైన, వృత్తిపరమైన మరియు సమగ్ర వ్యవస్థను భారతదేశం రూపొందించం చాలా అవశ్యకరం. 2017 జాతీయ ఆరోగ్య విధానం గురించి మాట్లాడుతూ, అత్యవసర సంరక్షణ నెట్‌వర్క్, లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు మరియు ట్రామా మేనేజ్‌మెంట్ సెంటర్‌లతో పాటు అంకితమైన యూనివర్సల్ యాక్సెస్ నంబర్‌తో అనుసంధానించబడిన ఏకీకృత ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్‌ను రూపొందించాలని చెప్పారు.

"సాంకేతిక పురోగతికి అనుగుణంగా, ఆసుపత్రుల అత్యవసర విభాగాలలో పనిచేసే వైద్యులు, నర్సులు మరియు పారామెడిక్స్‌ను సన్నద్ధం చేయడం ద్వారా మానవ వనరుల అభివృద్ధికి సమాంతర ప్రయత్నాలు అవసరం. దేశంలోని అన్ని రకాల వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా మరణాలను తగ్గించడానికి, ప్రామాణికమైన ప్రాణాలను రక్షించే నైపుణ్యాలతో ప్రీ-హాస్పిటల్ సంరక్షణను అందించే వారికి కూడా శిక్షణ ఇవ్వాలి" అని కూడా డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు.

రాష్ట్రాలు తమ వైద్య కళాశాలల్లో ఎన్ఈఎల్ఎస్ స్కిల్ సెంటర్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా ఎంఓఎస్(హెచ్ఎఫ్‌డబ్ల్యూ) కోరారు. అన్ని నైపుణ్య కేంద్రాలు శిక్షణలు అమలులో ఉండటమే కాకుండా అత్యవసర సంరక్షణ సేవల నాణ్యతను మెరుగుపరచడానికి గరిష్ట స్థాయిలో ఉపయోగించుకునేలా చూసుకోవాలని కోరారు. రాపాల్గొనే సంస్థలతో క్రమం తప్పకుండా పరస్పర చర్య చేయాలని మరియు దీనిని విజయవంతమైన చొరవగా చేయడానికి వారి కార్యకలాపాలను పర్యవేక్షించాలని ఆమె డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్‌కు సూచించారు.

నిపుణుల సంప్రదింపులతో పాటు వైద్యులు, నర్సులు మరియు పారామెడిక్స్ కోసం ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ ట్రైనింగ్ మాడ్యూళ్లను అభివృద్ధి చేయడం ఎన్ఈఎల్ఎస్ కింద కార్యకలాపాలు మరియు భారతీయ సందర్భం ఆధారంగా, కేంద్రం/రాష్ట్రాల పరిధిలోని మెడికల్ కాలేజీలలో ఎమర్జెన్సీపై నైపుణ్యం ఆధారిత శిక్షణను అందించడానికి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం మరియు సన్నద్ధం చేయడం దీని ఉద్దేశం. అన్ని కేటగిరీల ఆరోగ్య కార్యకర్తలకు జీవిత మద్దతు ఎస్ఎఫ్‌సి (ఎఫ్‌వై: 2021-26) కింద 120 నైపుణ్యాల కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి (వీటిలో 90 స్కిల్ సెంటర్‌లు వివిధ దశల్లో అభివృద్ధిలో ఉన్నాయి). ఈ కార్యక్రమం దేశంలో ప్రామాణికమైన ఎమర్జెన్సీ లైఫ్ సపోర్టును అందించడానికి మరియు వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల కారణంగా మరణాలను తగ్గించడానికి నైపుణ్యాలు కలిగిన శిక్షణ పొందిన వైద్యులు, నర్సులు మరియు పారామెడిక్స్‌ల సమూహాన్ని రూపొందించడానికి దారి తీస్తుంది. ఇది అత్యవసర వైద్య సంరక్షణను అందించడంలో మొత్తం విపత్తు సంసిద్ధత మరియు ప్రతిస్పందన సామర్థ్యాలకు దోహదం చేస్తుంది. ఎన్ఈఎల్ఎస్ కోర్సు సమగ్రమైనది మరియు మెడికల్ ఎమర్జెన్సీలు, సర్జికల్ ఎమర్జెన్సీలు, కార్డియాక్ ఎమర్జెన్సీలు, కోవిడ్-19 కోసం వెంటిలేటర్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్‌తో సహా శ్వాసకోశ అత్యవసర పరిస్థితులు మరియు ఇతర వ్యాధులు, గాయం సంబంధిత అత్యవసర పరిస్థితులు, ప్రసూతి సంబంధిత అత్యవసర పరిస్థితులు, పిల్లల అత్యవసర పరిస్థితులు, పాము కాటు, విషం మొదలైన వాటి నిర్వహణతో వ్యవహరిస్తుంది.

శ్రీ రాజేష్ భూషణ్, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి, ప్రొఫెసర్ రాజేష్ మల్హోత్రా, ఆర్థోపెడిక్స్ ఘ చీఫ్, జేపీఎన్ ట్రామా సెంటర్ (ఎయిమ్స్), డాక్టర్ అతుల్ గోయెల్, డీజీహెచ్ఎస్ మరియు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నుండి ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్త మత్స్య పారిశ్రామిక సొసైటీలు

మెదక్, మే 19:ఎన్నో ఎళ్ల నుంచి కొత్త మత్స్య పారిశ్రామిక సొసైటీలు ఏర్పాటు చేయాలని, నూతన సభ్యత్వాలు ఇవ్వాలని మత్స్య కార్మికుల నుంచి డిమాండ్ ఉందని కాని ఏ ప్రభుత్వం వారి డిమాండ్ పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే మత్స్య కార్మికుల సమస్యలు, డిమాండ్లపై స్పందించారు. ఉచితంగా చేప పిల్లలు, రొయ్య పిల్లలు ఇస్తోన్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి వనరులు పెరిగాయని, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు, ఇతర పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో నీట వనరులు గణనీయంగా పెరిగాయన్నారు. ప్రతీ చెరువు కాళేశ్వరం నీటితో కళకళలాడుతోంది. చెక్ డ్యాంలు పెద్ద ఎత్తున జిల్లాలో నిర్మించాం, దీని వల్ల నీటి వనరులు పెరిగాయి. వీటిలో చేపల పెంపకం ద్వారా మత్స్యకార కుటుంబాలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుంది.

కొత్తగా పెరిగిన నీటి వనరుల వల్ల ఆయా గ్రామాల్లో చేపల పెంపకం చేపట్టవచ్చు అన్నారు.

ఇలాంటి నీటి వనరులు ఉన్న చోట కొత్త మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. నీటి వనరులు లేనప్పుడు రెండున్నర ఎకరాలకు ఒకరిని సభ్యుడిగా ఎంపిక చేయడం జరిగింది. కాని ఇప్పుడు నీటి వనరులు పెరగడంతో ఎకరం నీటి వనరుకు ఒకరిని సభ్యుడిగా ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన కొత్తగా సొసైటీలు ఏర్పాటు ఏర్పాటు చేయడంతో పాటు, పాత సొసైటీల్లోను ఎకరానికి ఒకరిని సభ్యుడిగా ఎంపిక చేయాల్సి ఉంది. దీని వల్ల పాత సొసైటీల్లోను కొత్తగా సభ్యులను ఎంపిక చేయవచ్చు అన్నారు.

సిద్దిపేట జిల్లాలో 281 సొసైటీలు ఉండగా అందులో 20731 మందికి సభ్యత్వం ఉంది. ప్రస్తుతం ఈ సొసైటీలు జిల్లాలోని 1255 నీటివనరులను వినియోగించుకుంటున్నాయి. ఇంకా 381 నీటి వనరులకు సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

మెదక్ జిల్లాలో 263 సొసైటీల్లో 15724 మంది సభ్యులు ఉన్నారు. ఈ సొసైటీలు జిల్లాలోని 1379 నీటి వనరులను వినియోగించుకుంటున్నాయి. ఇంకా 235 నీటి వనరులకు కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దాదాపు సంగారెడ్డి జిల్లాలో 193 సొసైటీల్లో 10434 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘాలు 875 నీటి వనరులను వినియోగించుకుంటున్నాయి. ఇంకా 196 నీటి వనరులకు సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మండల వారీగా, నియోజకవర్గాల వారీగా నీటి వనరులు ఎలా ఉన్నాయో లెక్క తెల్చాలని ఫిషరీస్ శాఖకు మంత్రి హరీశ్ రావు ఆదేశం. ఏ చెరువు వర్షం మీద ఆధారపడి ఉంది, ఏ చెరువుకు కాలువల నీరు చేరుతుందన్న సమాచారం సేకరించాలి అన్నారు. ఏ సొసైటీ లో ఎందరు సభ్యులు ఉన్నారు. కొత్తగా ఎంత మంది చేర్చుకోవచ్చు అన్న సమాచారం పక్కాగా సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కొత్త సభ్యత్వం చేపట్టడం, కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేయడం వల్ల మత్స్య కార్మికులకు ఉపయోగాలున్నాయి.

సొసైటీలో సభ్యులు ఎక్కువ మంది ఉంటే బీమా సౌకర్యం కలుగుతుంది. రుణ సౌకర్యం సులువుగా జరుగుతుంది. ప్రభుత్వ సబ్సిడీ పథకాలు అందరికీ వర్తిస్తాయని మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు బండా ప్రకాశ్, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, మదన్ రెడ్డి, మాణిక్ రావు, ఎమ్మెల్సీలు యాదవ్ రెడ్డి, ఫారూఖ్ హుస్సేన్, భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఫిషరీష్ శాఖ కమిషనర్ లచ్చిరామ్ భూక్యా, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం ప్రకటన.. అన్ని బీర్లపై రూ. 10 పెంపు

హైదరాబాద్, మే 19:రాష్ట్రంలో మద్యం ధరలు పెరిగాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో మద్యం ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

రూ. 200 లోపు ఎంఆర్పీ ఉన్న 180 ఎంఎల్‌పై రూ. 20, రూ. 200 లోపు ఎంఆర్పీ ఉన్న 375 ఎంఎల్‌పై రూ. 40, రూ. 200 లోపు ఎంఆర్పీ ఉన్న 750 ఎంఎల్‌పై రూ. 80 పెంచింది. రూ. 200 కంటే ఎక్కువ ఎంఆర్పీ ఉన్న 180 ఎంఎల్‌పై రూ. 40, రూ. 200 లోపు ఎంఆర్పీ ఉన్న 375 ఎంఎల్‌పై రూ. 80, రూ. 200 లోపు ఎంఆర్పీ ఉన్న750 ఎంఎల్‌పై రూ. 160 పెంచింది. మద్యం ఎంఆర్పీ క్వార్టర్‌పై రూ. 10, హాఫ్ పై రూ. 20, ఫుల్ బాటిళ్లపై రూ. 40 పెరిగింది. అన్ని రకాల బీర్ బాటిల్ ఎంఆర్పీపై రూ. 10 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

చివరి సారిగా 2020, మే నెలలో మద్యం ధరలను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. పాత ఎంఆర్పీలు ఉన్నా కొత్త ధరలు వర్తిసాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎంఆర్పీ ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. సమస్యల పరిష్కారానికి సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్- 1800 425 2523.

ధరల పెంపు కారణంగా బుధవారం రాత్రి విక్రయాలు ముగిసిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వైన్స్, బార్, రెస్టారెంట్లను అబ్కారీశాఖ అధికారులు సీజ్‌చేశారు. ఆయా దుకాణాల్లో ఉన్న స్టాక్ వివరాలు సేకరించారు. ఇప్పటికే దుకాణదారులు మద్యం డిపోల నుంచి తెచ్చుకున్న స్టాక్‌కు కొత్త ధరలు అమలు చేయడంలో భాగంగా వివరాలు తీసుకున్నారు. నూతన ధరల ప్రకారం ఆ స్టాక్‌కు అనుగుణంగా దుకాణదారులు ప్రభుత్వానికి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

ఇంటివద్దకే పశు వైద్య సేవలు.. మొబైల్ వెటర్నరీ క్లినిక్ వాహనాలు ప్రారంభించిన జగన్..

అమరావతి, మే 19:ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవా పథకంలో భాగంగా ఇవ్వాల కొత్తగా 175 మొబైల్ అంబులెన్స్‌లను ముఖ్యమంత్రి జగన్ మోహన్?ండ్డి ప్రారంభించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మొదటి దశలో 175 మొబైల్ అంబులెన్స్ వెటర్నరీ క్లినిక్‌లను (ఎంఎవిసి) జెండా ఊపి జగన్ ప్రారంభించారు. ఇంటి వద్దకే పశువైద్య సేవలు అందించేలా 'వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవా' పథకాన్ని ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

కాగా, ఫేజ్ 1 కింద 175 అంబులెన్స్ ల కోసం ప్రభుత్వం మొత్తం రూ.143 కోట్లు ఖర్చు చేసిందని, మిగిలిన రూ.135 కోట్ల విలువైన 165 వాహనాలను రెండో స్పెల్‌లో ప్రవేశపెట్టనున్నట్టు అధికారులు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున మొత్తం 340 అంబులెన్స్ లకు గాను మొదటి దశలో 175 వాహనాలను ముఖ్యమంత్రి జెండా ఊపి ఇవ్వాల ప్రారంభించారు. ఎంఏవీసీల్లో పరీక్షలు, వ్యాధి నిర్ధారణ చేసేందుకు అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వెట్ క్లినిక్‌లను నెలకొల్పేందుకు ప్రభుత్వం రూ.278 కోట్లు వెచ్చిస్తోందని అధికారులు తెలిపారు.

మొబైల్ వెట్ క్లినిక్‌ల సౌకర్యాలు

ఈ మొబైల్ అంబులెన్స్ లు అన్ని అత్యవసర సేవలకు హాజరవుతాయి. ఇందులో కృత్రిమ గర్భధారణ సేవలు, పశువైద్య నిర్ధారణ వంటివి కూడా ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో జంతువులను ఎత్తడానికి, వాటిని సమీపంలోని ప్రభుత్వ పశువైద్య కేంద్రానికి తరలించడానికి 'హైడ్రాలిక్ లిఫ్ట్' సౌకర్యాన్ని కూడా వీటిలో పొందుపరిచారు. ప్రతి అంబులెన్స్ కు ఒక వెటర్నరీ డాక్టర్, ఒక పారా వెటర్నరీ వర్కర్‌ను కేటాయిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో, ప్రజలు తక్షణ వైద్య సహాయం కోసం టోల్-ఫ్రీ నంబర్ 1962ను సంప్రదిస్తే ఈ మొబైల్ వెటర్నరీ క్లినిక్ వాహనాలు అందుబాటులోకి వస్తాయి.

ఇతర వైద్య సౌకర్యాలు..

అంబులెన్స్ లలో 20 రకాల పరీక్షలు చేయనున్నారు. 15 రకాల రక్త పరీక్షలు, అన్ని రకాల వ్యాక్సిన్‌లు, మందులు, పశువులను వాహనంలోకి ఎక్కించేందుకు కావాల్సిన పరికరాలు, మైక్రోస్కోప్‌తో కూడిన చిన్న ప్రయోగశాల కూడా ఉన్నాయి. ప్రాథమిక వైద్య సేవలతో పాటు, బోవిన్ జంతువులు, గొర్రెలు, మేకలు, పెంపుడు జంతువులకు చిన్న చిన్న శస్త్రచికిత్సలు చేయడానికి వెటర్నరీ అంబులెన్స్ లో సౌకర్యాలు ఉన్నాయి. అవసరమైతే జంతువు ప్రాణాలను కాపాడేందుకు సరైన చికిత్స కోసం సమీపంలోని వెటర్నరీ ఏరియా ఆసుపత్రికి లేదా వెటర్నరీ పాలిక్లినిక్‌కు ఈ వేహికల్?లో తీసుకెళ్లవచ్చు. చికిత్స తర్వాత వాటిని ఉచితంగా రైతు ఇంటికి తిరిగి చేర్చేందుకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు.

బీజేపీలో చేరిన కాంగ్రెస్ మాజీ నేత సునీల్

న్యూఢిల్లీ, మే 19:పంజాబ్‌కు చెందిన మాజీ కాంగ్రెస్ నేత సునీల్ జాఖర్ బీజేపీలో చేరారు. ఢిల్లీలో ఆ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. జాఖర్ పార్టీలో చేరడంపై నడ్డా హర్షం వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ అనుభవంతో పంజాబ్‌లో పార్టీని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తారని నమ్ముతున్నానన్నారు. జాఖర్ ఇటీవలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన విషయం విధితమే. ప్రముఖ హిందూ నాయకుల్లో ఒకరైన సునీల్ జాఖర్, లోక్‌సభ మాజీ స్పీకర్ బలరామ్ జాఖర్ తనయుడు. సునీల్ ఝూకర్ 2022-2017 వరకు అబోహర్ నియోజకవర్గం నుంచి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2017 ఎన్నికల్లో అబోహర్ నుంచి పోటీ చేయగా.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఎంపీ వినోద్ ఖన్నా 2017లో గురుదాస్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. 2017లో పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జాఖర్ నియమితులయ్యారు.

2019లో మళ్లీ గురుదాస్‌పూర్ స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ హైకమాండ్ హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. సోషల్ మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేస్తూ కాంగ్రెస్ గుడ్ బై చెప్పిన సునీల్ జాఖర్ ఆ పార్టీ హైకమాండ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2021లో అప్పటి ముఖ్యమంత్రి అమరిందర్ సింగ్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో సునీల్ జాఖర్ రాజీనామాకు స్క్రిప్ట్ ప్రారంభమైంది. 42 మంది ఎమ్మెల్యేలు మద్దతు తెలిపినా సీఎంను చేయకపోవడంతో కేంద్ర నాయకత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యారు

డ్రగ్స్ ముఠా గుట్టురట్టు.. బెంగళూరు కేంద్రంగా మత్తుమందు సరఫరా

అమరావతి, మే 19:బెంగళూరు కేంద్రంగా సాగుతున్న మత్తు మందు సరఫరాను కర్నూలు పోలీసులు పసిగట్టి గుట్టురట్టు చేశారు. తీగలాగితే డొంకకదిలినట్లు తమకు అందిన సమాచారం మేరకు షేక్ సానుల్లా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారన చేసిన పోలీసులు డ్రగ్స్ ముఠా మూలాలు తెలుసుకున్నారు. తమదైన శైలిలో విచారణ చేయగా బెంగళూరులో ఉండే రిజ్వాన్ అనే వ్యక్తి ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్‌లో నరేంద్రసింగ్, ముగ్బుల్, తరుణ్ అనే ముగ్గురికి డ్రగ్స్ అందజేయడానికి వెళ్తుతున్నట్లు నింధితుడు సానుల్లా నేరం అంగీకరించాడు. ఈ మేరకు సానుల్లాపై కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పోలీసులు సానుల్లా సమాచారంతో రిజ్వాన్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. రిజ్వాన్ విజయవాడలోని మరో ఇద్దరు వ్యక్తులను డ్రగ్స్ అమ్మినట్లు తెలింది.

దీంతో పోలీసులు విజయవాడకు చెందిన యశ్వంత్‌రెడ్డి, ఏకేశ్వరరెడ్డి అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే హైదరాబాద్‌లో నరేంద్రసింగ్, మగ్బుల్, తరుణ్ అనే ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షేక్ సానుల్లా వద్ద నుంచి 4.3 గ్రాములు, యశ్వంత్‌రెడ్డి, ఏకేశ్వరరెడ్డిల నుంచి 3 గ్రాములమెట్ అనే డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు పోలీసులు తెలిపారు. రిజ్వాన్‌కు డ్రగ్స్ ఎక్కడ నుంచి వస్తుందనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకంపై చిదంబరం కీలక వ్యాఖ్యలు!

న్యూఢిల్లీ, మే 19: కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను 40 ఏండ్ల వయసున్న నేత ఎందుకు చేపట్టకూడదని ఆ పార్టీ సీనియర్ నేత పీ చిదంబరం ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ 40 ఏండ్ల వయసులోనే కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారని గుర్తు చేశారు. బ్లాక్, జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులన్నీ 50 ఏండ్ల లోపు వారికి కట్టబెట్టాలని సూచించారు. చిదంబరం గురువారం ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ పలు అంశాలు ప్రస్తావించారు.

బీజేపీలో అన్ని నిర్ణయాలు ఓ వ్యక్తి లేదా ఆయన సూచించిన ప్రతినిధి కనుసన్నల్లో జరుగుతాయని, కాంగ్రెస్ పార్టీలో అధ్యక్షులకే నిర్ణయాధికారం ఉన్నా అన్ని స్థాయిల్లో సమగ్ర సంప్రదింపులు జరిపిన మీదటే నిర్ణయం ప్రకటిస్తారని చిదంబరం చెప్పుకొచ్చారు. మోదీతో రాహుల్ గాంధీ సరితూగనందునే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలవుతోందనే విమర్శలను తాను అంగీకరించనని పేర్కొన్నారు.

యుద్ధంలో జనరల్స్ కీలకమైనా వారు యుద్ధాన్ని గెలవలేరని, సైనికులు ఆ పని చేస్తారని అన్నారు. 2019లో రాహుల్ నాయకత్వంలో కేరళ, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల్లో తాము పోటీ చేసిన స్థానాలన్నింటిలో గెలుపొందామని చెప్పారు. యూపీ, బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పతనం పీవీ నరసింహారావు హయాం నుంచే మొదలైందని, ఈ రాష్ట్రాల్లో పార్టీ బలహీనపడటానికి విభిన్న కారణాలున్నాయని పేర్కొన్నారు.

ఎక్స్‌కాన్ తాజా ఎడిషన్ వద్ద జాతి నిర్మాణంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటించిన టాటా హిటాచీ

హైదరాబాద్, మే 19:భారతదేశంలో అతిపెద్ద కన్‌స్ట్రక్షన్ మెషినరీ కంపెనీలలో ఒకటి కావడంతో పాటుగా ఎక్సకవేటర్లలో మార్కెట్ అగ్రగామి టాటా హిటాచీ నేడు తమ పెవిలియన్‌ను ఎక్స్‌కాన్ వద్ద ప్రారంభించింది. తమ ట్రేడ్ మార్క్ స్లోగన్ 'చలో దేశ్ బనాయే' నేపథ్యానికి అనుగుణంగా ఈ కంపెనీ తమ 60 సంవత్సరాల కార్యకలాపాలను 60 సంవత్సరాల ఆత్మనిర్భత నేపథ్యంతో వేడుక చేస్తుంది.

ఈ ఎగ్జిబిషన్‌లో భాగంగా ఈ కంపెనీ తమ విస్తృత శ్రేణి కంపాక్ట్, ఇన్‌ఫ్రా, మైనింగ్ ఎక్విప్‌మెంట్‌లను ప్రదర్శించనుంది. వీటితో పాటుగా తమ ఉత్పత్తి జాబితాలో నూతన ఉత్పత్తులను సైతం టాటా హిటాచీ ఇక్కడ ఆవిష్కరించనున్నట్లు సూచనలనందించింది.

ఈ సందర్భంగా టాటా హిటాచీ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సింగ్ మాట్లాడుతూ"మా ఉద్యోగులు, మా ప్రక్రియలు, మా ఉత్పత్తులు, మా వినియోగదారుల లక్ష్మిత ఫిలాసఫీలో అంతర్భాగం. ఈ తత్త్వమే ఎక్సకవేటర్ విభాగంలో భారతదేశపు అతి పెద్ద కస్టమర్ ఫేసింగ్ నెట్‌వర్క్‌లలో ఒకదానిని నిర్మించడానికి మాకు సహాయపడింది. ఇటీవలి కాలంలో మేము మా పోర్ట్‌ఫోలియోను బ్యాక్ హో లోడర్స్, వీల్ లోడర్స్ తో సమృద్ధి చేశాము. ఎక్స్‌కాన్ ఇప్పుడు మా వినియోగదారులకు, విధాన నిర్ణేతలు, ఇతర సందర్శకులకు మా శక్తిని ప్రదర్శించే అవకాశం కల్పించింది. అంతేకాదు, జాతి నిర్మాణంలో మా నిబద్ధతను పునరుద్ఘాటించే అవకాశమూ కల్పించింది" అని అన్నారు.

దక్షిణ భారతదేశంలో ఉత్పత్తుల పంపిణీ కోసం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టిన డాబర్

హైదరాబాద్, మే 19:: ప్రపంచంలోనే అతిపెద్ద సహజ, ఆయుర్వేదిక్ హెల్త్‌కేర్ కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ గ్రీనర్ టుమారో వైపు అడుగులు వేస్తోందని డాబర్ ఇండియా లిమిటెడ్ హెడ్ (సప్లై చైన్) సామ్రాట్ సెహగల్ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల సముదాయాన్ని కలిగి ఉన్న మొదటి దేశీయ వినియోగ వస్తువుల సంస్థ డాబర్ అన్నారు. ఇండియాలో తమ ఉత్పత్తుల పంపిణీ కోసం వంద ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనున్నామన్నారు. కంపెనీ తన కార్యకలాపాలలో కార్బన్ న్యూట్రాలిటీని సాధించే లక్ష్యంతో ముందుకు సాగడానికి ఈ చర్య సహాయపడుతుందన్నారు. భారతదేశంలో మధ్యస్థంగా ప్రారంభించిన మొదటి దేశీయ ఎఫ్‌ఎంసీజీ కంపెనీగా అవతరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ చర్య వల్ల ఏటా కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. భారతదేశంలో ప్లాస్టిక్ వేస్ట్ న్యూట్రాలిటీని డాబర్ సాధించిన నేపథ్యంలో ఈ చర్య చాలా దగ్గరగా ఉందన్నారు. బాధ్యతాయుతమైన కార్పొరేట్ పౌరుడిగా, పర్యావరణ సుస్థిరత పట్ల దాని నిబద్ధతకు గుర్తింపు పొందిందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చటి భారతదేశాన్ని ప్రోత్సహించడంపై భారత ప్రభుత్వ దృష్టికి అనుగుణంగా, డాబర్ శిలాజ ఇంధనంతో నడిచే వాహనాలను భర్తీ చేయడానికి, తద్వారా ఉద్గారాలను తగ్గించడానికి పర్యావరణాన్ని రక్షించడానికి మా కార్యకలాపాలలో ఎలక్ట్రిక్ వాహనాలను నిమగ్నం చేయడంలో ముందున్నామన్నారు. సంప్రదాయ ఇంధన వాహనాలను భర్తీ చేయడానికి ఎలక్ట్రిక్ వాహనాలు సరైన పరిష్కారం అన్నారు. ఎందుకంటే అవి శక్తి-సమర్థవంతమైన, ఆకుపచ్చ, పర్యావరణ అనుకూలమైనవన్నారు. భారతదేశం తన గ్రీన్ ఎనర్జీ మిషన్‌ను వేగంగా సాధించడంలో సహాయపడటానికి, లోతట్టు ప్రాంతాలలో కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రచారం చేయడానికి ఈ చర్య సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాబర్ ఇండియా లిమిటెడ్, బిజినెస్ హెడ్-సౌత్ జేపీ విక్టోరియా మాట్లాడుతూ రవాణా అనేది ఎఫ్‌ఎంసీజీ పరిశ్రమ ప్రధాన స్తంభాలలో ఒకటన్నారు. దేశంలో రోజువారీ వినియోగ ఉత్పత్తులను పంపిణీ చేయడానికి వందలాది వాహనాలు ఉపయోగించబడుతున్నాయన్నారు. వాహన ఉద్గారాలు కాలుష్యానికి అతిపెద్ద దోహదపడే వాటిలో ఒకటన్నారు. ఈవీలు కాలుష్య స్థాయిలను అదుపులో ఉంచడమే కాకుండా ఒక దేశంగా మన కార్బన్ పాదముద్రను కూడా తగ్గించడానికి సహాయపడతాయన్నారు. ఎఫ్‌ఎమ్‌సీజీ పరిశ్రమలో తక్కువ ఉద్గారాల రవాణాను నడపడంలో చాలా గర్వకారణంగా ఉందన్నారు. భారతదేశంలో ఈవీలు ఇంకా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, చివరి-మైలు పంపిణీ కోసం మా సరఫరా గొలుసులో ఈ గ్రీన్ వాహనాలను ముందుగానే స్వీకరించడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. బలమైన పర్యావరణ వ్యూహం బ్రాండ్ ఖ్యాతిని పెంచడమే కాకుండా వినియోగదారుల విధేయతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. డాబర్‌లోని ప్రతి చర్య సుస్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు అడుగులు వేస్తుందన్నారు.

ప్రతిమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ



రాజన్న సిరిసిల్ల, మే 19:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మహిళలకు ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి, ఉపసర్పంచ్ తాడెం శ్రీనివాస్, ఎఎంసి వైస్ చైర్మెన్ ఊరడి ప్రవీణ్, టీఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డ్ సభ్యులు బెజుగం మహేష్, తునికి నర్సయ్య, తునికి కనుకరాజు, అతికం పావని కనుకయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి కనుకయ్య, పచ్చిమట్ల శ్రీనివాస్, ప్రగతి ఫౌండేషన్ అనిత, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్‌కు వెంటనే విద్యుత్ సరఫరా చేయండి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, మే 19: మహబూబ్ నగర్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్, పెద్ద చెరువులో నిర్మిస్తున్న ఐలాండ్‌కు విద్యుత్ సరఫరా కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మినీ ట్యాంక్ బండ్ వద్ద కేబుల్ లైన్లు, విద్యుత్ లైట్ల ఏర్పాటుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పనులకు, మినీ శిల్పారామానికి అవసరమైన విద్యుత్ సరఫరా కోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్స్, లైన్లను సత్వరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

హన్వాడ మండలంలోని పలు గ్రామాల్లో 13 ట్రాన్స్‌ఫార్మర్స్, మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం లోని 19 ట్రాన్స్‌ఫార్మర్స్, పలు గ్రామాల్లో వ్యవసాయ అవసరాలకు మెరుగైన విద్యుత్ సరఫరాకు వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్స్ బిగించాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

ట్యాంక్ బండ్ వద్ద 50 ఐ.ఎ ట్రాన్స్‌ఫార్మర్స్ ను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రెండు, మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ పీడీసీఎల్ ఎస్ఈ మూర్తి, డీఈ నవీన్ కుమార్, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టింగ్ ఇవ్వకుండా ఖాళీగా ఉంచినా ప్రజాధనం వృథా అయినట్లే : ఏబీవీ

అమరావతి, మే 19: ఏపీ ప్రభుత్వం తనకు పోస్టింగ్ ఇవ్వకుండా జీతం ఇచ్చి ఖాళీగా ఉంచినా ప్రజాధనం వృథా అయినట్లేనని ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఏబీవీపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయడంతో ఇవాళ ఏపీ సెక్రెటేరియట్‌కు వచ్చి జీఏడీలో రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కోర్టు ఆదేశాలతో ఏపీ సెక్రెటేరియట్‌కు వచ్చి జీఏడీలో రిపోర్ట్ చేశానని, సీఎస్ శమీర్‌శర్మను మాత్రం కలవలేదని వెల్లడించారు.

తాను చట్టప్రకారం మాత్రమే ముందుకెళ్లానని, తనపై వచ్చిన ఆరోపణలు నిజం కాదని సుప్రీం కోర్టుతో స్పష్టమైందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతం విషయంపై సీఎస్‌ను కలుద్దామనుకున్నానని తెలిపారు. చాలా మందిని వీఆర్‌లో ఉంచి జీతాలివ్వడం లేదని ఏబీవీ అన్నారు. జీతం ఇవ్వకుంటే హైకోర్టులో ధిక్కార పిటిషన్ వేయాలని సూచించారు. తనకు ఎలాంటి పోస్టింగ్ ఇస్తారో తెలియదని తెలిపారు.

ఏపీ ఇంటలిజెన్సీ విభాగంలో అధికారి పనిచేసిన కాలంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగంపై వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏబీవీపై విచారణ జరిపి సస్పెన్షన్ చేశారు. దీంతో కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మేరకు ఇరువర్గాల మధ్య జరిగిన వాదోపవాదాల తరువాత హైకోర్టు, సుప్రీం కోర్టు ఏబీవీకి అనుకూలంగా తీర్పునిచ్చింది. ఏబీవీపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఉత్తర్వులు జారీ చేయడంతో నిన్న ఏపీ ప్రభుత్వం సస్పెన్షన్‌ను తొలగించింది.

గుడ్‌న్యూస్.. త్వరలో దిగిరానున్న వంటనూనెల ధరలు..!

న్యూఢిల్లీ, మే 19: పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే వంట నూనె ధరలు సబ్బుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు ఇది ఊరట కలిగించే వార్తే. రాబోయే రోజుల్లో నూనెల ధరలు దిగిరానున్నాయి. పామాయిల్ ఎగుమతిపై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని ఇండోనేషియా నిర్ణయించింది. ఈ నెల 23 నుంచి పామాయిల్ ఎగుమతులపై నిషేధం ఎత్తివేయనున్నట్లు ఇండోనేషియా ప్రభుత్వం ప్రకటించింది. దేశంలోని పలువురు వ్యాపారులు ఎగుమతి ఆంక్షలు ఎత్తివేయాలని అధ్యక్షుడిని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. సమాచారం ప్రకారం.. ఎగుమతులపై ఇండోనేషియా నిషేధం విధించడంతో నిల్వలు భారీగా పెరిగిపోయాయి.

ఆంక్షలు ఇలాగే కొనసాగితే ఆయిల్ రంగంలో భారీ నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వ్యాపారులు పేర్కొన్నారు. గత నెల 28న పామాయిల్ ఎగుమతులపై అక్కడి సర్కారు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇండోనేషియా ఓడరేవులతో సహాదాదాపు ఆరు మిలియన్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నది. అదే సమయంలో నిషేధం తర్వాత దేశీయ స్టాక్ మే ప్రారంభంలోనే దాదాపు 5.8 మిలియన్ టన్నులకు చేరింది. ఇండోనేషియా పామ్ ఆయిల్ అసోసియేషన్ (ఉంఖఐఎ) గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మార్చి చివరి నాటికి, దేశీయ స్టాక్ ఫిబ్రవరిలో 5.05 మిలియన్ టన్నుల నుంచి 5.68 మిలియన్ టన్నులకు పెరిగాయి.

ఎగుమతులపై నిషేధం తర్వాత, నిల్వలు భారీగా పెరుకుపోయాయి. విశేషమేమిటంటే, ఇండోనేషియా వార్షిక పామాయిల్ ఉత్పత్తిలో దేశీయంగా 35శాతం మాత్రమే ఉపయోగిస్తుంది. ఎక్కువగా ఆహారం, ఇంధనం కోసం మాత్రమే ఉపయోగిస్తుంటుంది. ఇదే సమయంలో భారతదేశం పామాయిల్ కోసం ఇండోనేషియాపై ఎక్కువ ఆధారపడుతున్నది. ప్రస్తుతం ఎగుమతులపై ఆంక్షలను తొలగించడంతో దేశీయంగా ధరల పెరుగదల నుంచి కాస్త ఊలభించనున్నది. భారత్ ఏటా పామాయిల్‌ను 70శాతం ఇండోనేషియా నుంచే దిగుమతి చేసుకుంటుంది. కాగా, 30 శాతం మలేషియా నుంచి దిగుమతి అవుతున్నది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 83.1 లక్షల టన్నుల పామాయిల్‌ను దిగుమతి చేసుకుంది.

అద్భుతమైన సరదా దోపిడి చిత్రం 'ది బ్యాడ్ గైస్' మే 20న విడుదల



హైదరాబాద్, మే 19: భారతీయ థియేటర్లలో విడుదల కానుంది. ప్రజలను మోసం చేసి దోపిడికి పాల్పడేందుకు ప్రతీ అవకాశాన్ని వినియోగించుకునే ఐదు నేరగాళ్ల ముఠా ఒక భారీ దోపిడికి పన్నాగం రచిస్తుంది. పని పూర్తి చేసిన తర్వాత ముఠా నాయకుడు మిస్టర్ వోల్ఫ్ (సామ్ రాక్వెల్) మనస్సు అకస్మాత్తుగా మారుతుంది. నిజ ాయితీగా ఉంటూ మంచి జీవితాన్ని గడం టం కష్టం కాదనే విషయాన్ని గ్రహిస్తారు. తనలాగే తన ముఠా సభ్యులు కూడా సన్మార్గంలో నడిచేలా చూసేందుకు ప్రయత్నిస్తాడు. మిస్టర్ వోల్ఫ్ తన ముఠా సభ్యులను మంచి మార్గాన్ని అనుసరించమని ఒప్పించేందుకు ప్రయత్నించినప్పుడు కథ మలుపు తిరుగుతుంది.

ది ఆఫీస్, బ్రూక్లిన్ 99తో మంచి పేరు తెచ్చుకున్న క్రెయిగ్ రాబిన్సన్ ఈ చిత్రంలో మిస్టర్ షార్క్గా నటిం చారు. సినిమా గురించి ఆయన మాట్లాడు తూ, "దీన్ని (సినిమా) చూసినప్పుడు నా మతి పోయింది, ఇది కొంత మందినైనా ఆశ్చర్యానికి గురి చేస్తుందని అనుకున్నాను. ఇది ఫీల్ గుడ్ ఫ ల్మ్ కాబట్టి థియేటర్లో మ ధురమైన అను భూతిని అందిస్తుంది. జీవితం ఈ విధంగా మారడం గొప్పగా ఉంది.

ఇందులో బోల్డ్ ఫ్రెష్ లుక్ కలిగి ఉంది, మీ హృదయాలను తాకే ఈ చిత్రంలో అందమైన సందేశాలు కూడా ఉన్నాయి. అన్ని వయసుల వారిని ఇది అలరిస్తుంది. ఈ ప్రాజెక్టులో పని చేసేందుకు ప్రతి ఒక్కరికీ ఉన్న అభిరుచి సాటిలేనిది, బహుశా నేను చేసిన ఇతర వాటి కంటే ఇది భారీది. అది తెరపై కనివి స్తుంది కూడా" అన్నారు.ది బ్యాడ్ గైస్ చిత్రం లో 34 మ్యూజిక్ భాగాలున్నాయి. వీటిని ఎమ్మీ విజేత ఇంగ్లీష్ స్వరకర్త, పాటల రచయిత డేనియల్ పెంబర్టన్ స్వరపరిచారు. దర్శకుడు పియరీ పెరిఫెల్, నిర్మాత డామన్ రాస్, స్వరకర్త డేనియల్ పెంబర్టన్ బ్రాండ్ న్యూ డే పాటలో బ్యాకప్ స్వరాలు రికార్డ్ చేశారు. ఈ అడ్వెంచర్/కామెడీ చిత్రంలో లిల్లీ సింగ్, అక్వఫినా, మార్క్ మారన్, రిచర్డ్ అయోడే ఇతరులు నటించారు.

రాజన్న గోవులకు గడ్డి వితరణ



రాజన్న సిరిసిల్ల, మే 19:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోవులకు 50 కట్టల గడ్డిని గోవిందారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్ గడ్డి గురువారం రాజన్న ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులకు ఆహారాన్ని అందించడం ఆనందంగా ఉందని అన్నారు. గోవులకు ఆహార కొరత ఉండకూడనే ఉద్దేశ్యంతో గడ్డిని వితరణ చేయడం జరిగిందని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హైదరాబాద్, మే 19:కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం అభివృద్ధి ఆగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయమని ఎమ్మెల్యే, విప్ అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యానగర్, గోకుల్ ప్లాట్స్, ఇజ్జత్‌నగర్, సైబర్‌హిల్స్, చందనాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా, దోబీఘాట్‌లో రూ.3 కోట్ల 5 లక్షల 90వేల అంచనా వ్యయంతో, హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మియాపూర్, ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్, గంగారం, సుభాష్‌చంద్రబోస్ నగర్ కాలనీలో రూ.1 కోటి 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, వరద నీటి కాలువ అభివృద్ధి పనులను కార్పొరేటర్లు వి. జగదీశ్వర్ గౌడ్, వి.పూజిత గౌడ్‌లతో పాటు స్థానిక పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

3 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు..

మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యానగర్‌లో రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, గోకుల్ ప్లాట్స్‌లో రూ.97 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఇజ్జత్ నగర్‌లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సర్వే ఆఫ్ ఇండియా, దోబీఘాట్, చందానాయక్‌తండాలో రూ.63 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సైబర్ హిల్స్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

డివిజన్ పరిధిలో రూ. 1కోటి 70 లక్షలతో..

మియాపూర్‌లోని ప్రధాన రహదారిలో ఉన్నటువంటి కేఎస్ బేకరీ నుంచి సితార గ్రాండ్ హోటల్ వరకు రూ. 1 కోటి వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రెన్ (వరద నీటి కాలువ) పనులు, ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్‌లో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, గంగారంలో రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సుభాష్‌చంద్రబోస్ నగర్‌లో రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

21న శ్రీ వేద నారాయణ స్వామివారి ఆలయంలో పుష్పయాగం

తిరుపతి, మే 19: నాగలాపురం శ్రీ వేద నారాయణ స్వామివారి ఆలయంలో ఈనెల 21న పుష్పయాగ మహోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకోసం శుక్రవారం సాయంత్రం 6.15 నుంచి రాత్రి 7.45 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్సంగ్రాహణం, సేనాధిపతి ఉత్సవం, పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహిస్తారని టీటీడీ అధికారులు తెలిపారు. 21న ఉదయం 11 గంటలకు స్నపనతిరుమంజనం, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తామన్నారు.

ఈ సందర్భంగా పలురకాల పుష్పాలు, పత్రాలతో స్వామివారికి అభిషేకం ఉంటుందని, రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు వీధి ఉత్సవం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గృహస్తులు ఇద్దరు రూ.750 టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ ఆలయంలో ఏప్రిల్ 16 నుంచి 24వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు.

ప్రియాంక సమక్షంలో కాంగ్రెస్‌లోకి.. పార్టీ మారిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దంపతులు

న్యూఢిల్లీ, మే 19:చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జెడ్పీ చైర్మన్ అయిన తన సతీమణి భాగ్యలక్ష్మితో కలిసి ఇవ్వాల ఢిల్లీకి వెళ్లారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో కలిసి ఉదయాన్నే ఢిల్లీకి వెళ్లిన ఓదెలు.. ఏఐసీసీ కార్యాలయంలో కాసేపటి క్రితం పార్టీ ముఖ్య నేత ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాగా, ఓదెలు 2009, 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున పోటీచేసి విజయం సాధించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2010లో జరిగిన ఉప ఎన్నికలోనూ పోటీచేసి గెలుపొందారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వ విప్‌గానూ ఓదెలు పనిచేశారు. ఇక ఓదెలు భార్య భాగ్యలక్ష్మికి జడ్పీచైర్‌పర్సన్ పదవీకాలం ఇంకా రెండేళ్లకు పైనే ఉంది.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



నేటి నిజం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి , మే 19: కమ్యూనిస్టు యోధుడు, స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 37వ వర్ధంతిని వేములవాడ పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి ముక్తికంతా అశోక్ మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుడిగా గుర్తింపు పొందిన సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, పిల్లి మధు, మామిడ్ల పర్శరాం, కుమ్మరి రాము, శ్రీనివాస్, అనిల్, శ్రీనివాస్, సందీప్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల వ్యతిరేకత వల్లే పల్లె.. పట్టణ ప్రగతి వాయిదా..

-కేటీఆర్ జిల్లాలో సర్పంచ్ లు అప్పుల పాలై రాజీనామా చేస్తామనడమే అసమర్థ పాలనకు నిదర్శనం..

-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు.. వసతులు లేక రైతులు విలవిల..

-పౌరసఫరాల మంత్రి జిల్లాలో మందకొడిగా కొనుగోళ్లు..రైతులకు ధాన్యం డబ్బులు రాక ఇబ్బందులు

-ఈనెల 21 నుండి రచ్చబండ ద్వారా కరీంనగర్ నియోజకవర్గంలో వరంగల్ డిక్లరేషన్ ను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్తాము

-నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..

కరీంనగర్ , మే 19:(నేటినిజం ప్రతినిధి): గతంలో పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల లో జరిగిన పనులకు బిల్లులు రాక సర్పంచ్ లు.కౌన్సిలర్లు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేసే పరిస్థితిని గమనించి, నిధుల లేమితో గతంలో ఇచ్చిన పనులు జరుగక పోవడం వల్ల ప్రజలు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను బహిష్కరిస్తారని, ఎమ్మెల్యే లను, మంత్రులను నిలదీస్తారనే ఇంటలిజెన్స్ సమాచారంతోనే ఎండల సాకు కారణం చూపి వాయిదా వేయడం జరిగిందని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు రాజీనామా లు చేస్తామని, మరోచోట భిక్షాటన చేస్తూ, ఇంకోచోట ఆత్మహత్య లు చేసుకునే దుస్థితి నెలకొందని, కేసీఆర్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనంగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడ్డతర్వాత ధనిక రాష్ట్రం గా ఉన్న తెలంగాణ కుటుంబ పాలనలో దోపిడీకి గురవు తున్నదని, రాష్ట్రాన్ని అప్పుల ఊబీలోకి నెట్టారనీ ఉద్యోగులు, పెన్షనర్లకు, వృద్ధులు, వికలాంగులకు ఆసరా పింఛన్లు వస్తాయో రావో తెలియకుండా ఉందన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్వంత జిల్లాలో, కరీంనగర్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళు మందకొడిగా కొనసాగుతున్నాయని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నిలువ నీడ, కనీస సౌకర్యాలు, వసతులు లేక విలవిల లాడుతున్నారని, ధాన్యం అమ్మిన డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. గంగుల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్సవ విగ్రహం అయ్యారని, నగరం లో జరుగుతున్న పనులు అశాస్త్రీయంగా ఉన్నాయని, నగరంలో స్మార్ట్ సిటీ పనులు ఇష్టానుసారంగా చేశారని ఆరోపించారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూమి కబ్జా పై విచారణ జరిపించాలని,బల్ దియా ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలా తయారైందని తాను ఆనాడే చెప్పానని గుర్తు చేశారు. వరంగల్ డిక్లరేషన్ ను ఈనెల 21 నుండి కరీంనగర్ నియోజకవర్గంలో విస్తృతంగా జనంలోకి రచ్చబండ కార్యక్రమం ద్వారా తీసుకెళుతామని, కరీంనగర్ లో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా శ్రమిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో శ్రావణ్ నాయక్, సయ్యద్ అఖీల్, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, సత్యనారాయణ రెడ్డి, ముక్కా భాస్కర్, ఢీకొండ శేఖర్, ఏగ్రా, దన్నసింగ్, పొరండ్ల రమేశ్, బాలబద్రి శంకర్, ఆస్తపురం రమేశ్, జీడీ రమేశ్, అజ్మత్, శహింషా, శబనా మహమ్మద్, ఆమెర్, జీలకర్ర రమేశ్, మొసళ్ళ రాంరెడ్డి, మంద వెంకట్ రెడ్డి, మేకల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ంబిబిజీఇఫ్రవవనిబిబ జీటీవజీ

సహకార బ్యాంకులను కాపాడుకుందాం..



హైదరాబాద్, మే 19: సహకార బ్యాంకులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సహకార ధర్మ పీఠం ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో 'సహకార బ్యాంకుల రక్షణ'పై సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్నదని, సహకార బ్యాంకులను ప్రైవేట్‌పరం చేయడానికి చట్టం తీసుకురావడం దారుణమన్నారు. సహకార బ్యాంకుల రక్షణ కోసం ప్రజాప్రతినిధులు, రైతులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకుడు కోదండరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సహకార బ్యాంకులను ప్రైవేట్‌పరం చేయాలనుకోవడం దారుణమన్నారు. సహకార ధర్మపీఠం ధర్మకర్త సంభారపు భూమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, పశ్య పద్మ, నాబార్డు విశ్రాంత సీజీఎం మోహన్య, ఎండీ సర్దార్, శశిమోహన్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం..

భూపాలపల్లి ,మే 19: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కమలాపూర్ గ్రామ శివారు అటవీ ప్రాంతంలో బుధవారం పెద్దపులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్ళు లభించాయి. కమలాపూర్ శివారు అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు వెళ్ళిన కూలీలకు పులి సంచరించిన గుర్తులు కనిపించాయి. కమలాపూర్ గ్రామ శివారులోని ఫారెస్ట్‌లో పెద్దపులి సంచరించడంతో గ్రామస్తులు, తునికాకు కూలీలు భయాందోళన చెందుతున్నారు. కమలాపూర్ అటవీ ప్రాంతం నుండి ఆజంనగర్ అటవీ ప్రాంతం వైపు పెద్ద పులి వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు.

అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పెద్దపులి సంచరించిన అడుగులు గుర్తించినట్లు భూపాలపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో తునికాకు కూలీలు అటవీ ప్రాంతానికి వెళ్ళకూడదని జాగ్రత్తగా ఉండాలని ఎఫ్ డి ఓ కృష్ణ ప్రసాద్ కోరారు.

కొట్యార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాల వెల్లడి

హైదరాబాద్, మే 19: కొట్యార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, భారత దేశపు ఏకైక ప్యూర్ ప్లే లిస్టెడ్ బయోడీజిల్ కంపెనీ, భారతదేశం యొక్క ఏకైక ప్యూర్ ప్లే లిస్టెడ్ బయోడీజిల్ కంపెనీ అర్ధ సంవత్సరం మరియు 31 మార్చి 2022 తో ముగిసిన వార్షిక ఆర్థిక ఫలితాలను ప్రకటించినది. ఊ2 ఁ ఈజ-22 ఆర్థిక పలితాల పనితీరు పై సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గౌరంగ్ షా మాట్లాడుతూ " కంపెనీ ఊ2 ఁ ఈజ-22 కొరకు మంచి ఫలితాలను నివేదించింది. టాప్ లైన్ ఆపరేటింగ్ లాభాలు మరియు బాటమ్ లైన్ పరంగాను మంచి పలితాలను సాధించి ఒక నూతన ప్రమాణాలు (బెంచ్ మార్క్) సాధించుకున్నామని తెలియచేయుటకు నేను చాల సంతోషిస్తున్నానుఅన్నారు. ఆర్థిక సంవత్సరం-22 లో మా ఆదాయం ఆపరేషన్స్ (కార్యకలాపములు) ద్వారా ఆల్ టైం గరిష్ట స్థాయి రూ.156.05 కోట్లకు చేరింది, ప్రతి సంవత్సరం ((YOY) ప్రాతిపదికన 139% పటిష్టమైన వృద్ధిని సాధించింది అన్నారు. Q4FY22 లో ఇంధన ధరలు ఆలస్యంగా పెరిగినప్పటికి మేము ఈ వృద్ధిని సాధించాము. కంపెనీ ప్రధానంగా, అధిక పరిమాణములు (వాల్యూమ్స్) పెంపొందించటం మరియు తయారీ సదుపాయములను మెరుగ్గా వినియోగించుకోవటం ద్వారా వృద్ధిని సాధిస్తున్నాది. తత్ ఫలితంగ, ఆర్థిక సంవత్సరం -22 లో ఆపరేటింగ్ లాభాల మార్జిన్స్ గత ఏడాది 4.5% తో పోలిస్తే ఈ ఏడాది 8.2% నకు గణనీయంగా పెరిగాయి. మార్జిన్స్ పెరుగుదల తోపాటు టాప్ లైన్ వృద్ధి చెందటంతో నికర లాభం 727% పెరుగుదలకు దారితీసింది.ఇంధన పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావటానికి ప్రాత్యామ్నాయ శక్తిని ఆవిర్భవించుటకు మేము సిద్ధపడినప్పుడు, ఆ దిశగా భారత ప్రభుత్వం అందించిన సహకారానికి మేము చాల సంతోషిస్తున్నాము. 2030 సంవత్సరం నాటికి డీజిల్ నందు 5% బయో డీజిల్ మిశ్రమం చేసే పెను మార్పులు రావచ్చునని మేము విశ్వసిస్తున్నాము. ఇది రాబోయే కాలం లో మా పనితీరును మరింత మెరుగు పరుస్తుంది. ప్రసిద్ధ బయో డీజిల్ తయారీదారులుగా భారత దేశంలో అభివృద్ధి చెందాలనే మా సంకల్పం నెరవేరుతుందని మేము ప్రగాఢంగా నమ్ముతున్నాము. అంతేకాక చట్టబద్ధతతో మా లక్ష్యాల పనితీరు సాగిస్తామని మరియు మా వాగ్దానాలను తప్పక నెరవేరుస్తామనే విశ్వాసాన్ని మేము ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాము.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com